# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త
శుక్రవారం 03, జులై 2026 16 పేజీలు







# క్యాన్సర్ కాటుకు ఏజెన్సీ విలవిల

## రక్షణ కవచం ఎప్పుడు?

- గిరిజనుల ప్రాణాలకు పాల్వంచలోనే క్యాన్సర్ ప్రత్యేక నిర్ధారణ కేంద్రం అవసరం
- హైదరాబాద్ దూరం... ప్రాణం భారమవుతోంది
- పేదరికం-అవగాహన లోపం... క్యాన్సర్‌కు బలవుతున్న గిరిజనులు
- రెడ్ క్రాస్ ప్రతిపాదనపై వెంటనే స్పందించిన ఐటిడిఏ పీవో
- 25 సెంట్లు స్థలం కేటాయింపు ఇక నిర్మాణమే కీలకం
- సరిహద్దు రాష్ట్రాలకు కూడా వరం
- ప్రభుత్వం-స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యానికి ఇదే సరైన సమయం
- వైద్య సేవల్లో ఏజెన్సీకి కొత్త అధ్యాయం రాయాల్సిన అవసరం
- ప్రతి ఆలస్యం... మరో కుటుంబానికి విషాదమే!
- క్యాన్సర్ నిర్ధారణ కేంద్రం కోసం ఏజెన్సీ ప్రజల ఎదురుచూపు
- ఒక్క నిర్ణయంతో వేలాది గిరిజన కుటుంబాలకు కొత్త జీవితం దక్కే అవకాశం



భద్రాచలం ప్రభాతవార్త : అడవుల్లో నివసిస్తున్న గిరిజనులకు అనారోగ్యం అంటే ఇప్పటికీ ప్రాణాలతో పోరాటమే. ముఖ్యంగా క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధి బారిన పడితే చికిత్స కంటే ముందే పరీక్షల కోసం వందల కిలోమీటర్లు ప్రయాణించాల్సిన పరిస్థితి ఉంది. పేదరికం, అవగాహన లోపం, వైద్య సదుపాయాల కొరత కారణంగా అనేక మంది వ్యాధి నిర్ధారణ కూడా కాకుండానే ప్రాణాలు కోల్పోతున్నారనే ఆవేదన స్థానిక వైద్య సేవా సంస్థలు వ్యక్తం చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో పాల్వంచలో క్యాన్సర్ నిర్ధారణ కేంద్రం ఏర్పాటు చేయాలన్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతిపాదనకు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సానుకూలంగా స్పందించడం ఏజెన్సీ ప్రజల్లో ఆశలు రేకెత్తిస్తోంది. 2వ పేజీలో...

# ఇరిగేషన్ కొంపముంచిన..

# కాంగ్రెస్ లీడరెవరు ?



16వ పేజీలో...

అశ్వారావుపేట/ప్రభాతవార్త

అవినీతి ఉబిలో పూర్తిగా కూరుకుపోయిన అశ్వారావుపేట ఇరిగేషన్ సబ్‌డివిజన్ వ్యవహారంలో తవ్వేకొద్దీ ఆసక్తికర విషయాలు వెలుగు చూస్తున్నాయి. ఓ ప్రముఖ కాంగ్రెస్ లీడరే తమపై ఒత్తిడి తెచ్చిమరీ.., ఈదుల చెర్వులో అక్రమ మట్టి తవ్వకాల అపప్రదని తమ నెత్తిన పెట్టి

- రాజకీయ ఒత్తిడితోనే ఎసిబికి చిక్కారా
- ఈదుల చెర్వు విధ్వంస సూత్రధారులెవరు
- పూడిక పేరుతో రూ.కోట్ల మట్టిని దోచుకున్నారా
- నిబంధనలకు నిప్పెట్టి నడిచెర్వులో భారీ తవ్వకాలు
- ఈ ఇంజనీర్లకు “సిల్ట్ రిమూవల్” రూల్స్ తెలుసునా
- దొంతికుంట పనులకు మట్టి లీడ్ ఎక్కడిచ్చారు
- దీనికోసం ఓ వాటర్‌బాడీని నాశనం చేస్తారా
- రక్షించాల్సిన అధికారులే రాక్షసులయ్యారా








16వ పేజీలో...

# డెకాయిటి ముఠాను అరెస్టు చేసిన సత్తుపల్లి పోలీసులు

- 12 మంది అరెస్ట్, ఇద్దరు పరారు
- వారి వద్ద నుంచి 17 లక్షల 60 వేల నగదు, మూడు కార్లు, 16 సెల్ ఫోన్లు స్వాధీనం
- ముఠాలో బెటాలియన్ ఆర్ఎస్ఐ ,కానిస్టేబుల్

సత్తుపల్లి జూలై 2 ప్రభాతవార్త

డబ్బును ఈజీగా సంపాదించాలని ఇద్దరు పోలీసులతో కలిసి,




## క్యాన్సర్ కాటుకు ఏజెన్సీ విలవిల

### మొదటి పేజీ తరువాయి..

భారతదేశంలోనే బెస్ట్ ప్రాజెక్టు అధికారిగా అవార్డు వచ్చిన సందర్భంగా రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కో.ఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావు అభినందనలు తెలియజేసి పుష్పగుచ్ఛం అందించిన సందర్భంగా ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనుల ఆరోగ్య సమస్యలపై అనేక అంశాలు పీవో దృష్టికి తీసుకురావడం జరిగింది. ఆ సందర్భంగా గిరిజనులు ఇటీవల అధిక శాతం క్యాన్సర్ భారిన పడుతున్నారని, వ్యాధి నిర్ధారణ కాకుండానే ప్రాణాలు కోల్పోతున్నారని, గ్రహించిన పీవో రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతిపాదనకు స్పందిస్తూ సాధ్యమైనంత త్వరలో పూర్తి స్థాయిలో క్యాన్సర్ నిర్ధారణ కేంద్రాన్ని ఏర్పాటు చేద్దామని హామీ ఇచ్చినట్లు డా.ఎస్.ఎల్.కాంతారావు తెలియజేశారు.

ఇప్పటికే పాల్వంచ మండలం పెద్దమ్మ గుడి సమీపంలో ప్రజలందరికీ అందుబాటులో ఉండే 25 సెంటుల ప్రభుత్వ స్థలం అందుబాటులోకి రావడం, గవర్నర్ నిధుల నుంచి నిధుల మంజూరు జరగడం వంటి పరిణామాలు ఈ ప్రతిపాదనకు బలం చేకూరుస్తున్నాయి. ఇక సంబంధిత శాఖలు, ప్రభుత్వం వేగంగా ముందుకు వస్తే ఏజెన్సీ ప్రాంత ప్రజలకు అత్యంత అవసరమైన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దీనిపై స్పందించి ప్రభుత్వం నుండి నిధులు సమకూరే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు సమాచారం.

ప్రస్తుతం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ తో పాటు ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్, ఒడిశా సరిహద్దు ప్రాంతాల ప్రజలు కూడా క్యాన్సర్ నిర్ధారణ కోసం హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్ళాల్సి వస్తోంది. ఆర్థిక ఇబ్బందులు, ప్రయాణ వ్యయం, నివాస సమస్యలతో చాలామంది చికిత్సనే మధ్యలో వదులుకోవాల్సి వస్తోందని వైద్య రంగానికి చెందినవారు చెబుతున్నారు.

ఇండియన్ రెడ్ క్రాస్ ఇప్పటికే వేలాది మందికి కంటి శస్త్రచికిత్సలు, వందల మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించడం ద్వారా ఏజెన్సీ ప్రాంతాల్లో వైద్య అవసరాల తీవ్రతను గుర్తించింది. అదే అనుభవంతో ప్రత్యేక క్యాన్సర్ నిర్ధారణ కేంద్రం ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను ముందుకు తెచ్చింది.

ఇది కేవలం ఒక భవనం నిర్మాణం కాదు… వేలాది గిరిజన కుటుంబాలకు సకాలంలో వ్యాధి నిర్ధారణ, చికిత్స అందించే జీవనాధారం కావచ్చు. ఆరోగ్య సేవలు నగరాలకే పరిమితం కాకుండా అడవుల్లోని చివరి గూడెం వరకు చేరాలంటే ఇలాంటి ప్రాజెక్టులకు వేగం ఇవ్వాల్సిన అవసరం ఉందని ప్రజలు ఆశిస్తున్నారు.

ప్రభుత్వం, ఐటిడిఏ, వైద్యశాఖ, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో ముందుకు వస్తే పాల్వంచలో ప్రతిపాదిత క్యాన్సర్ నిర్ధారణ కేంద్రం కేవలం భద్రాద్రి జిల్లాకే కాదు, మొత్తం గోదావరి ఏజెన్సీ ప్రాంతానికి ఒక .."ఆరోగ్య కల్పవృక్షం"గా, క్యాన్సర్ బాధితులకు .."రక్షణ కవచం"....గా నిలిచే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## యడవెల్లి మత్స్యశాఖ చైర్మన్ గా మన్యం ముత్తయ్య ఎన్నిక

**నూతనకల్... జులై 02 ప్రభాతవార్త..**



. మండల పరిధిలోని యడవెల్లి మత్స్యశాఖ చైర్మన్ గా మన్యం ముత్తయ్య వైస్ చైర్మన్ గా పిట్టల భరత్ ప్రధాన కార్యదర్శిగా తలారి వీరేలు ఎన్నికైనట్లు మత్స్యశాఖ అసిస్టెంట్ రిజిస్టర్ కె పద్మజ గురువారం తెలిపారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన చైర్మన్ వైస్ చైర్మన్ ప్రధాన కార్యదర్శి తో పాటు నూతనంగా ఎన్నుకోబడిన డైరెక్టర్లను కూడా గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేయించారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు నాపై విశ్వాసం ఉంచి గెలిపించారని ప్రజల ఆశయాలకు అనుగుణంగా సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సిబ్బంది డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు

## గ్రామ పంచాయతీ ఆవరణంలో ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

### ప్రమాదం జరిగేలోపు చర్యలు తీసుకోవాలని గ్రామస్థుల విజ్ఞప్తి

**నూతనకల్.. జూలై 02 ప్రభాతవార్త..**



మండల పరిధిలోని య దవల్లి గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకర పరిస్థితిలో ఉండటంతో గ్రామస్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయానికి ప్రతిరోజూ ప్రజలు వివిధ పనుల నిమిత్తం రాకపోకలు సాగిస్తుండగా, ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిన రక్షణ కంచె లేకపోవడం, భద్రతా ప్రమాణాలు సరిగా లేకపోవడం వల్ల ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు ఈ ప్రాంతంలో తరచూ సంచరిస్తుండటంతో ప్రమాద భయం నెలకొంది. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌కు రక్షణ కంచె ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. ప్రమాదం జరిగే వరకు వేచి చూడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు..

## స్పాట్ అడ్మిషన్లని సద్వినియోగం చేసుకోవాలి

**నాగారం జులై 2 ప్రభాత వార్త.**

6 7 8వ తరగతి ఇంటర్ విద్యార్థిని విద్యార్థులకు స్పాట్ అడ్మిషన్లను నిర్వహించబోతున్నామని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వేముల బాలరాజు అన్నారు గురువారం మండల పరిధిలోని గ్రామంలో ఉన్న మోడల్ స్కూల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ అర్హత కలిగిన విద్యార్థులు అవసరమైన ధ్రువపత్రాలతో వచ్చి తల్లిదండ్రులతో కలిసి పాఠశాలలో ప్రవేశం పొందవచ్చునని సూచించారు మోడల్ స్కూల్ లో నాణ్యమైన విద్య అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు బోధించడం వలన విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి ఉపయోగపడుతుందని అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## హమాలి కార్మికులకు భద్రతతో కూడిన సమగ్ర చట్టం చేయాలి

**మద్దిరాల జులై 02ప్రభాతవార్త:**



రాష్ట్రంలో లక్షలాదిమంది హమాలీ కార్మికులు ఉన్నారని, వీరికి ఎలాంటి సమగ్ర భద్రత కూడినటువంటి చట్టం లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వీరికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, సంక్షేమ పథకాలను అమలు చేయాలని ఇఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య అన్నారు. గురువారం నాడు మండల కేంద్రంలో హమాలీ కార్మికుల సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ హమాలీ కార్మికులు చాలీచాలని వేతనాలతో కుటుంబాలు గడుపుతున్నారాని పొద్దస్తమానం పనిచేసిన శ్రమకు తగిన వేతనం అందడం లేదని, అనేక అనారోగ్యాలకు గురవుతూ శ్వాశ కోశ వ్యాధులు, నడుము నొప్పులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వీరికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ఇఫ్ టి యు నాయకులు మిరియాల బుచ్చయ్య,హమాలీ యూనియన్ నాయకులు పోతరాజు సతీష్,భూతం సతీష్,పులుగుజ్జు వెంకన్న,భూతం రమేష్, భూతం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల ధరలు తగ్గించాలి

**నాగారం జులై 2 ప్రభాత వార్త.**



ఎరువుల ధరలు తగ్గించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కడియం కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గురువారం మండల పరిధిలోని విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎరువుల ధరలు పెరగడం వలన కవులు చేసే రైతులకు ఏమి మిగలడం లేదని తద్వారా జీవనోపాధికి కరువే పరిస్థితి ఏర్పడ్డదని అన్నారు నిత్యవసర వస్తువులైన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెరగడం వలన ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే కేంద్ర రాష్ట్ర ఇరు ప్రభుత్వాలు ఆలోచించి తగ్గించాలని విజ్ఞప్తి చేశారు లేనిపక్షంలో సిపిఎం పార్టీ తరఫున భారీ ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఖండే బిక్షం దేవరకొండ వెంకన్న స్వరూప పద్మ బుర్ర ఎల్లగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పామాయిల్ తోటలతో సిరుల పంట

**సూర్యాపేట, జూలై 2, ప్రభాతవార్త:**



రైతులు వరి సాగుకు బదులుగా దీర్ఘకాలిక లాభాలు అందించే పామాయిల్ తోటల సాగు వైపు మొగ్గు చూపాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు. గురువారం సూర్యాపేట మండలం కాసరాబాద్ గ్రామంలోని పామాయిల్ తోటలను పరిశీలించిన ఆయన, పామాయిల్ సాగు చేస్తున్న రైతు ఆకుబోయిన మల్లేష్‌తో మాట్లాడి సాగు విధానంపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పామాయిల్ రైతులకు సిరుల పంటగా మారుతుందని అన్నారు. వరి సాగుతో పోలిస్తే పామాయిల్‌లో పెట్టుబడి భారం తక్కువగా ఉండటంతో పాటు, ఒకసారి తోటను నాటితే నాలుగో సంవత్సరం నుంచి సుమారు 30–35 సంవత్సరాల పాటు స్థిరమైన ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. పామాయిల్ సాగును ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రైతులకు 70 నుంచి 90 శాతం వరకు సబ్సిడీ అందిస్తున్నాయని చెప్పారు. తోట నాటిన తొలి నాలుగేళ్ల పాటు ఎకరానికి రూ.4,200 చొప్పున పెట్టుబడి సహాయం కూడా ప్రభుత్వం అందజేస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మొదటి మూడు సంవత్సరాల వరకు పామాయిల్ మొక్కలు పెరిగే దశలో కోకో, వక్క, మిరియాలు, తమలపాకు వంటి అంతర పంటలను సాగు చేసి అదనపు ఆదాయం పొందవచ్చని కలెక్టర్ సూచించారు. మూడున్నర సంవత్సరాల తర్వాత పామాయిల్ ద్వారా ప్రధాన ఆదాయం రావడం ప్రారంభమవుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణయ్య, జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి తీగల నాగయ్య, వ్యవసాయ అధికారి కృష్ణ సందీప్, వ్యవసాయ విస్తరణ అధికారి ముత్తయ్య, సూర్యాపేట డివిజన్ ఉద్యాన అధికారి కట్ట స్వాతి, ఉద్యాన విస్తరణ అధికారులు యారాల సుధాకర్ రెడ్డి, రంగు ముత్యం రాజు, వంగూరి అనిల్, ఆయిల్ ఫెడ్ జిల్లా కోఆర్డినేటర్ నిమ్మ గోపీకృష్ణ, ఫీల్డ్ ఆఫీసర్ భవిష్యత్ తో పాటు రైతులు వెదిరే లక్ష్మీ నరసింహారెడ్డి, కిషన్ రెడ్డి, ఆకుబోయిన మల్లేష్, బొమ్మగాని సైదులు, రామకృష్ణ, తన్నీరు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో విజయవంతంగా సాధారణ ప్రసవం

**నూతనకల్, జూలై 02 ప్రభాతవార్త .**

. మండల పరిధిలోని యడవెల్లి గ్రామానికి చెందిన నంద మోనిక గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో విజయవంతంగా సాధారణ ప్రసవం నిర్వహించారు. తల్లి, నవజాత శిశువు ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ప్రసవ సమయంలో వైద్య బృందం, స్టాఫ్ నర్సులు, ఇతర సిబ్బంది సమన్వయంతో సేవలు అందించి సురక్షితంగా ప్రసవాన్ని పూర్తి చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు, ఉచిత ప్రసూతి సేవలు అందుబాటులో ఉన్నాయని, గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను వినియోగించుకోవాలని డాక్టర్ కీసర ఆశిత రెడ్డిసూచించారు. ఈ సందర్భంగా తల్లికి, నవజాత శిశువుకు వైద్య సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. సురక్షిత మాతృత్వం కోసం ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలు విశ్వాసం ఉంచి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చరణ్ శైలజ ప్రియాంక పుష్పలత వెంకన్న వెంకటమ్మ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పీ.ఆర్.సీ.నివేదిక తెప్పించుకొని వెంటనే అమలు చేయాలి.

**పాఠశాలలను కుదించాలనే ఆలోచనను విరమించుకోవాలి.**

**టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్.నాగేశ్వరరావు.**

*ఏన్కూరు,జులై 2, ప్రభాతవార్త :*

ఉద్యోగులు..ఉపాధ్యాయులు..పెన్షనర్లు తెలంగాణ రెండవ పీ.ఆర్.సీ.కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నారని 2 0..23 జూలై నుంచి అమలు కావలసిన నూతన పి.ఆర్.సీ.పై ప్రభుత్వం వెంటనే నివేదిక తెప్పించుకొనిసంఘాలతోచ ర్చించి అమలు చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.మండల కేంద్రమైన




ఏన్కూరులోని జిల్లా పరిషత్ హై స్కూల్ (బాలికల).. జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీఎస్ యూటీఎఫ్ సభ్యత్వ క్యాంపెయిన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా డీఎస్.నాగేశ్వరరావు మాట్లాడుతూ. .కాంగ్రెస్ ప్రభుత్వంలో మూసివేసిన ప్రతి పాఠశాలలను తెరిపిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు పాఠశాలల సంఖ్యను కుదిస్తా మనటం సమంజసం కాదని..వెంటనే ఆ ఆలోచనను విరమించుకోవాలని ఆయన అన్నారు.హెల్త్ కార్డుల విధి విధానాలను రూపొందించి..వెంటనే అమలు చేయాలని..2024 మార్చి నుంచి రిటైర్డ్ అయిన ఉద్యోగు లు.. ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలనీ ఆయన అన్నారు.పెండింగ్ బిల్లులను వెం టనే విడుదల చేయాలని..నిత్యావసర ధరలు పెరుగుతున్నందున పెండింగ్లో ఉన్న ఆరు డిఏలను వెంటనే విడుదల చేయాలనీ ఆయన అన్నారు.హెల్త్ కార్డులపై వెంటనే వైద్యం అందించాలని ఆయన కోరారు.గిరిజన సంక్షేమ శాఖ లో పనిచేస్తున్న పండిట్స్ పిఈటీ పోస్టులను అప్గ్రేడ్ చేస్తూ పదోన్నతి కల్పించాలని ఆయన అన్నారు.మోడల్ స్కూల్స్.. కేజీబీవీ.. యుఆర్ఎస్ సిఆర్ టీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు.ఈ కార్య క్రమంలో టీఎస్ యూటీ ఎఫ్ మండల అధ్యక్ష..ప్రధాన కార్యదర్శులు బి.రామ్ చంద్,మూడ్ పుల్లయ్య,ఉపాధ్య క్షురాలు వి.శ్రీదేవి,కోశాధికారి బి.నరసింహారావు టీఎస్ యూటీ ఎఫ్ సీనియర్ నాయకులు రాఘవరావు,శంకర్ రా వు,మండల నాయకులు బి.రవికుమార్,జి.శైలజ,ఏ.కృష్ణ బి.లక్ష్మ,పాల్గొన్నారు.

# పంచాయితీలో దోమల నివారణకు చర్యలు

**నిల్వ నీటిలో ఆయిల్ బాల్స్పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి**

**గ్రామ సర్పంచ్ బాలు నాయక్**

*కారేపల్లి జూలై 2 ప్రభాతవార్త*

ప్రధాన రహదారుల పక్కన నిల్వ నీరు నీటిపై దోమలు ప్రబలకుండా ఆయిల్ బాల్స్ వేసి నివారణ చర్యలు చేపట్టాలని రావుజి తండా గ్రామ సర్పంచ్ బాలు నాయక్ అన్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు.రాబోవు వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని, ముందస్తు చర్యలో భాగంగా, జిల్లా, మండల అధికారుల, ఆదేశముల ప్రకారం ఆయిల్ బాల్స్ తయారు చేయటం, మడ్డి ఆయిల్ బ్లీచింగ్ సున్నము, బయోటెక్స్, పయోత్రిన్ మాలాదిన్, పంచాయతీ లో ఉంచామన్నారు. వర్షాలు కురవడం వలన రావోజీ తండా తులసియా తండ మధ్యన వర్షపునీరు ఆగి ఉన్న సందర్భంలో, ఆయిల్ బాల్స్ వేసామన్నారు. పంచాయతీ పరిధిలో మురికి నీటి గుంటలో వర్షపు నీరు నిలిచిన ప్రాంతాల్లో గురువారం పంచాయతీ కార్యదర్శి కొండపల్లి అనిల్ కుమార్ పర్యవేక్షణలో పంచాయతీ సిబ్బంది ఆయిల్ బాల్స్ తయారు చేసి నీటిలో వేశారు.



# ఏజెన్సీ అభివృద్ధికి రైతులు సహకరించండిఎమ్మార్వో అధికారులు

*కారేపల్లి జూలై 2ప్రభాతవార్త*

ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు ఈ ప్రాంత రైతులు ప్రభుత్వానికి సహకరించాలని ఎమ్మార్వో ఓరుగంటి వెంకటేశ్వర్లు అధికారులు అన్నారు. సింగరేణి మండలంపాటిమీది గుంపు గ్రామ పంచాయతీ లో గురువారం సీతారామ ప్రాజెక్ట్ లో భాగంగా ల్యాండ్ పూలింగ్ గురించి గ్రామ



పంచాయతీ ఆవరణ లో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో అధికారులు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు సంబంధించి అటవీ శాఖ భూములు పోతున్న క్రమంలో ఫారెస్ట్ భూములకు ఎవరైనా రైతులు ఆర్ ఓ ఆర్ పట్టాలు కలిగి ఉన్నాయా ఇతర వివరాలను తెలియ చేయాలన్నారు . ఈ ప్రాజెక్టుకు సంబంధించి 200 ఎకరాల అటవీ భూమి పోతుందని పోడు సాగుదారుల వద్ద ఆర్ ఓ ఆర్ పట్టాలంటే వివరాలు తెలపాలన్నారు. దీనికి సంబంధించి శుక్రవారం ఫీల్డ్ సర్వే చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బానోత్ పద్మావతి ఇరిగేషన్ డి వెంకట్ నాయక్, ఎఫ్ ఆర్ వో గ్రామ ప్రజలు, రైతులు ,పెద్దలు ,గ్రామ పంచాయతీ లైన్ డిపార్ట్మెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధిక సాంద్రత పత్తి సాగు తో అధిక దిగుబడి

**70 మీ.మీ.వర్షపాతం నమోదైన తర్వాతనే రైతులు పత్తి పంట సాగు చేయాలి**

**లైసెన్స్ కలిగిన దుకాణాల్లోనే విత్తనాలు కొనుగోలు చేయాలి**

**నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి నష్టపోవద్దు**

**నకిలీ విత్తనాలు అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు**

**తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి**

*కామేపల్లి, జులై 2 ప్రభాతవార్త :*

అధిక సాంద్రత పత్తి సాగుతో రైతులు అధిక దిగుబడిని పొందవచ్చునని తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి అన్నారు.కామేపల్లి మండల పరిధిలోని రైతులకు నూరు శాతం రాయితీపై పత్తి విత్తనాలను కామేపల్లి రైతు వేదికలో గురువారం పంపిణీ చేశారు.మిషన్ ఆన్ కాటన్ ప్రొడ క్టివిటీ పథకం కింద విత్తనాలను వారు పంపిణీ చేశారు.అధిక సాంద్రత నాటే విధానం, మొక్కల దూరం, మొక్కల విత్తనాలు, వృద్ధి నియంత్రకాలు,దగ్గర సాంద్ర త విధానం, నీటి వసతి ఉన్న ప్రాంతాలు సమగ్ర పంట యాజమాన్యం, సమగ్ర కీటక నియంత్రణ,సమగ్ర తెగుళ్ల నియంత్రణ,అంతర పంటలు, సమగ్ర ఎరువుల నిర్వహణ, సిఫార్సు చేసిన విత్తన రకాలు కంపెనీ పేరు,విత్తన రకం పై రైతులకు అవగాహన కల్పించారు.జీవ ఎరువులు, సూక్ష్మ పోషకాలు,వేప నూనె పై భారీ సబ్సిడీల భిస్తుందని వివరించారు.70 మీ.మీ.వర్ష పాతం నమోదైన తర్వాతే పత్తి పంటను సాగు చేయాలని కోరారు.అధిక సాంద్రత ప్రతి సాగుతో ఒకేసారి కాపుకు రావడం, పంట త్వరగా పూర్తికావడం జరుగుతుందన్నారు.పత్తి తర్వాత రెండో పంట సాగు కు చాలా అనుకూలంగా ఉంటుందన్నారు.డిసెంబర్ లో మొక్కజొన్న పొద్దు తిరు గుడు, జనవరి 15 నుండి ఫిబ్రవరి 15 వరకు తెల్ల నువ్వులు పెసర,అలసంద, కూరగాయలు సాగు చేయాలనుకోరారు.రైతులు నకిలీ విత్తనాలు కొనుగోలు చేసిన నష్టపోవద్దన్నారు.లైసెన్సు కలిగిన దుకాణాల్లోనే విత్తనాలను కొనుగోలు చేయాలని కోరారు.నకిలీ విత్తనాలు అరికట్టేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్, వ్యవసాయ విస్తరణ అధికారి బి.జగదీష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గింజల నరసింహారెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ వేణు, భూక్య సీతారాములు, అజ్మీర అర్జున్, వార్డు సభ్యులు ఏనూటి శ్రీను, అజ్మీర రాందాస్, అజ్మీర కృష్ణ, అజ్మీర శివ తదితరులు పాల్గొన్నారు.






# కాపర్ వైర్ చోరి.. దర్యాప్తు చేస్తున్న పోలీసులు

*నర్సింహులపేట,జులై02 ప్రభాత వార్త*



నర్సింహులపేట మండలం పంతడపల స్టేజి సమీపంలోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి ప్రక్కనున్న బి ఆర్ కె సిమెంట్ బ్రిక్స్ వద్దనున్న 25 కేవీ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను కిందపడేసి గుర్తు తెలియని వ్యక్తులు కాపర్ వైర్ ను దొంగిలించారు.ఈ ఘటనపై జేఎల్ఎం నర్సింహులపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.దీంతో నర్సింహులపేట ఎస్ఐ వెంకన్న సిబ్బందితో సందర్శించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# కేటీపీఎస్ 7వ దశ క్రషర్ హౌస్లో ప్రమాదం..

## ఆర్టిజన్ కార్మికుడికి చేయి విరిగింది.

*పాల్వంచ టౌన్,జూలై 2,ప్రభాత వార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని కేటీపీఎస్ 7వ దశ కోల్ ప్లాంట్లో గురువారం ప్రమాదం



చోటుచేసుకుంది.ప్లాంట్లోని క్రషర్ హౌస్లో విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్ కార్మికుడు రవికుమార్ ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డాడు.ప్రమాదంలో రవికుమార్ చేయి విరగడంతో సహచర కార్మికులు వెంటనే అతడిని ప్రథమ చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.అనంతరం మెరుగైన వైద్యం కోసం ఉన్నత వైద్య కేంద్రానికి తరలించినట్లు సమాచారం.ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు.ఘటనపై ప్లాంట్ అధికారులు విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది.ప్రమాద సమయంలో భద్రతా ప్రమాణాలు పాటించారా లేదా అనే అంశంపై కూడా అధికారులు ఆరా తీస్తున్నారు.ఈ ఘటనతో ప్లాంట్లో పనిచేస్తున్న కార్మికుల్లో ఆందోళన నెలకొంది. ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా కఠిన భద్రతా చర్యలు చేపట్టాలని కార్మికులు,కార్మిక సంఘాల నాయకులు అధికారులను కోరుతున్నారు.

# కామేపల్లి ఇంచార్జ్ ఎంపీడీవో గా వివిఎస్ శాస్త్రి

*కామేపల్లి, జూలై 2 ప్రభాతవార్త:*

కామేపల్లి మండల ప్రజా పరిషత్ ఇంచార్జ్ ఎంపీడీవో గా వ్యాకరణం వెంకట సుబ్ర హ్మణ్య శాస్త్రి నియమితులయ్యారు.ఇక్కడ ఎంపీడీవో గా రెండేళ్లపాటు బాధ్యతయుతంగా సమర్థవంతంగా విధులు నిర్వ హించిన ఎంపీడీవో జి.రవీందర్ గత నెల 30న పదవి విరమణ చేయడంతో మండల పంచాయతీ అధికారిగా విధులు నిర్వ హిస్తున్న వివిఎస్ శాస్త్రి ని సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు ఇన్చార్జ్ ఎంపీడీవోగా నియమించారు.ఈ మేరకు ఉత్తర్వులను కూడా జారీ చేశారు.దీంతో ఆయన బాధ్యతలను చేపట్టనున్నారు.



# కేంద్ర ప్రభుత్వం విబిజి రాంజీ బిల్లును ఉపసంహరించుకోవాలి

**- మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి**

**- సిఐటియు, వ్యకాస డిమాండ్**




**భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :** ఉపాధి కూలీలకు తీరని నష్టం కలిగించే వి బి జి రాంజీ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం స్వామి లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాచలం పట్టణ కమిటీల ఆధ్వర్యంలోవి బి జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని దేశవ్యాప్త పిలుపులో భాగంగా భద్రాచలం ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఐద్వా పట్టణ కార్యదర్శి డి.సీతాలక్ష్మి ్మ అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ.. ఉపాధి హామీ చట్టం గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు వారి ఆత్మగౌరవాన్ని పెంచేటువంటి చట్టంగా ఉందని యాంత్రికరణ వచ్చిన తర్వాత యంత్రాల పని పెరిగి వ్యవసాయ రంగంలో కూలీల పనులు తగ్గించిన తర్వాత గ్రామాల నుండి పట్టణ ప్రాంతాలకు వలసలు పెరిగాయని అందుకోసం 2005లో వామపక్షాల మద్దతుతో ఆనాటి యూపీఏ ప్రభుత్వానికి 62 మంది వామపక్షాల ఎంపీల మద్దతుతో ఏర్పడ్డ అటువంటి యూపీఏ ప్రభుత్వం కమ్యూనిస్టులు పెట్టిన షరతులలో ఉపాధి హామీ పోడు భూములకు పట్టాలు ఇలాంటి ముఖ్యమైన డిమాండ్లతో మద్దతు ఇచ్చి చట్టాన్ని సాధించడం జరిగిందన్నారు.కానీ కేంద్రంలోని ప్రభుత్వాలు ఉపాధి హామీ చట్టాన్ని బలపరిచే విధంగా వారి చర్యలు ఉండటం లేదని ఆ చట్టాన్ని బలహీనపరిచి గ్రామాల్లో కూలీలకు ఉపాధి పనులు కూడా చేసుకునే వీలు లేకుండా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సూపరిండెంట్ కు అందించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు, సిఐటియు నాయకులు నకరికంటి నాగరాజు, పి సంతోష్ కుమార్, ఐద్వా పట్టణ ఆఫీస్ బేరర్స్ నాదెళ్ల లీలావతి, ఎర్రం శెట్టి పూర్ణ,సక్కుబాయి, నాయకు లు డి. కనక శ్రీ ,కాక రమణ, గిరిజన సంఘం పట్టణ కార్యదర్శి కుంజా శ్రీనివాస్, పట్టణ నాయకులు కోర్స రవి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా పూలపల్లి సుధాకర్ రెడ్డి నియామకం

**- టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ**



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీని బూర్గంపహాడ్ మండల స్థాయిలో బలోపేతం చేసే క్రమంలో ముఖ్యమైన నియామకం జరిగింది. పూలపల్లి సుధాకర్ రెడ్డి ని మండల అధ్యక్షుడిగా నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు.పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, క్యాడర్‌ను క్రియాశీలంగా ఉంచడం, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు క్షేత్రస్థాయిలో సంసిద్ధత పెంచడం లక్ష ్యంగా ఈ నియామకం జరిగినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.పూలపల్లి సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ లో ప్రతి పక్షం లో ఉన్న సమయంలో మండల అధ్యక్షులు గా చేసిన అనుభవం, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ పార్టీకి సేవలందించారు. ఆయన చురుకుదనం, ప్రజలతో మమేకం, పార్టీ పట్ల నిబద్ధతను గుర్తించి రాష్ట్ర అధ్యక్షులు ఈ బాధ్యత అప్పగించారు.మండల అధ్యక్షుడిగా నియమితులైన అనంతరం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ అధిష్టానం నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయను. రాహుల్ గాంధీ, మహేష్ కుమార్ గౌడ్ ఆశయాల మేరకు మండలంలో ప్రతి కార్యకర్తను కలుపుకొని పార్టీని బలోపేతం చేస్తా. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతా అని తెలిపారు.ఈ నియామకాన్ని కాంగ్రెస్ శ్రేణులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ సుధాకర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఐటీఐ మొదటి దఫా అడ్మిషన్ల రిజిస్ట్రేషన్ తేదీ పొడిగింపు

**సారపాక, ప్రభాతవార్త:**



ఐటీఐ మొదటి దఫా అడ్మిషన్ల రిజిస్ట్రేషన్ తేదీని పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అభ్యర్థులు జూలై 10 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని భద్రాచలం ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు తెలిపారు.ఎన్సి విటిప్యాటర్న్ ప్రకారం రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐలు, ఏ టి సి లలో వివిధ ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ ట్రేడ్‌లలో శిక్షణ ఇస్తారు. మానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ టెక్నీషియన్, పర్ష్యువల్ ఎనాలిసిస్ అండ్ డిజైనర్, మెషినింగ్ టెక్నీషియన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్, ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్ వంటి అధునాతన కోర్సుల్లో సీట్లు ఉన్నాయని ఆయన వివరించారు.అభ్యర్థులు ఆన్లైన్ వెబ్‌సైట్‌లో ఒరిజినల్ ధృవపత్రాల ఆధారంగా ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలి. రోజువారీ మెరిట్ ప్రాతిపదికన సీట్లు కేటాయిస్తారు. ఎంపికైన వారికి ఎస్ ఎమ్ ఎస్ ద్వారా సమాచారం అందుతుంది.సీటు పొందిన అభ్యర్థులు సంబంధిత ఐటీఐలో శీలీది మెమో, కుల ధృవీకరణ పత్రం, 1 నుంచి 10 వరకు బోనాఫైడ్ సర్టిఫికెట్లు, టీసీ, 2 ఫోటోలు, జిరాక్స్ సెట్, ఇతర ధృవపత్రాలతో హాజరు కావాల్సి ఉంటుంది.అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ వెంకటేశ్వరావు కోరారు.

## గిరిజన సంక్షేమ శాఖలో పండిట్, పి ఈ టి పోస్టులను అప్ గ్రేడ్ చేయాలి

**- టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మురళీమోహన్**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**




గిరిజన సంక్షేమ శాఖలో పండిట్ పి ఈ టి పోస్టులను అప్ గ్రేడ్ చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మురళీమోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు దుమ్ముగూడెం మండలంలో నున్న ఆశ్రమ పాఠశాలలో దుమ్ముగూడెం టీఎస్ యుటిఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో గురువారం పాల్గొని పలు పాఠశాలలోని ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు ఆశ్రమ పాఠశాలలో గల సమస్యలను



ఉపాధ్యాయులను అడిగి తెలుసుకొని ఐటిడిఎ పి ఓ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు ఆశ్రమ పాఠశాలలో పనిచేయుచున్న సి.ఆర్.టి లకు రెగ్యులర్ చేసి వారికి మినిమం టైం స్కేల్ ఇవ్వాలి పెండింగ్ జీతాలులవెంటనే చెల్లించాలి జి సి డి ఓ ను తొలగించి స్కూల్ అసిస్టెంట్ లతో భర్తీ చేయాలి గిరిజన సంక్షేమ శాఖలో కన్వర్టెడ్ పాఠశాలలో పోస్టులు అన్ని మంజూరు చేయాలి అన్ని ఆశ్రమ పాఠశాలలో ప్రత్యేకంగా హెచ్ డబ్ల్యు ఓ పోస్టులను మంజూరు చేయాలి తదితర సమస్యలను పీవో దృష్టికి తీసుకు వెళ్తానని ఆయన తెలిపారుఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విజయ్ కుమార్ మండల ప్రధాన కార్యదర్శి సురేష్ మండల కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు




## రాబోయే కాలం బిఆర్ఎస్ పార్టీదే

**- ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో ప్రతి కార్యకర్త పాల్గొనాలి**

**- బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ రావులపల్లి రాంప్రసాద్**

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :** భద్రాచలం నియోజకవర్గం లో ప్రత్యేక



ఓటర్ జాబితా సవరణ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొని న్యాయమైన ప్రతి ఓటును కాపాడాలని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి రావులపల్లి రాంప్రసాద్ పిలుపునిచ్చారు. నియోజవర్గంలో ఉన్న 179 బూత్ లలో కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని న్యాయమైన ఓటును కాపాడే కొరకు పనిచేయాలని రావులపల్లి పిలుపునిచ్చారు.అనంతరం మానే రామకృష్ణ మాట్లాడుతూ రాబోయే కాలం అంతా గులాబీ జెండాదేనని కార్యకర్తలు కష్టపడ్డ ప్రతి ఒక్కరిని పార్టీ కాపాడుతుందని అన్నారు.ఈ సమావేశంలో సీనియర్ నాయకులు ప్రబోధ్ కుమార్, రేపాక పూర్ణచంద్రరావు, ఉడతా రమేష్, సునీల్ కుమార్, వార్డు మెంబర్ గోపి, గోసుల శ్రీనివాస్, కావూరి సీతామాలక్ష్మి ్మ, తెల్లం కామేశ్వరి, కణితి రాదా, ఎండి ముంతాజ్,పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## డ్రంక్ అండ్ డ్రైవ్ ముద్దాయిలకు జైలు శిక్ష, జరిమానా

**- మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు**

**- ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి**

**భద్రాచలం క్రైమ్,ప్రభాతవార్త :**



మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ముగ్గురు వ్యక్తులకు భద్రాచలం ప్రథమ శ్రేణి న్యాయస్థానం రెండు రోజుల జైలు శిక్షతో పాటు జరిమానా విధించినట్లు భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి గురువారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భద్రాచలం ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన ముద్దాయిలను గురువారం స్థానిక స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ముందు హాజరు పరిచామని,కేసు వివరాలను పరిశీలించిన స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం. రాందాస్, నేరం రుజువైన ముగ్గురు ముద్దాయిలకు రెండు రోజుల జైలు శిక్ష, అలాగే తలో 100 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఖరారు చేశారని వెల్లడించారు.మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎస్సై తిరుపతి హెచ్చరించారు.

# వైటీపీఎస్ ప్రైవేటీకరణ అడ్డుకుంటాం..!

**- హైదరాబాద్‌లో టీజీపీ జేఏసీ రాష్ట్రస్థాయి కీలక సమావేశం**

**- పోరాట కార్యాచరణకు రూపకల్పన**

పాల్వంచ టౌన్, జూలై 2 ప్రభాతవార్త: వైటీపీఎస్ ప్రైవేటీకరణ ప్రతిపాదనలను వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేయాలని టీజీపీ జేఏసీ రాష్ట్రస్థాయి సమావేశం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్రంలోని జెన్కో, ట్రాన్స్‌కో, డిస్కమ్‌లకు చెందిన సుమారు 500 మంది ఉద్యోగ, కార్మిక సంఘాల నాయకులు హాజరై భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థలను పరిరక్షి ంచడమే లక్ష ్యంగా ఉద్యోగులు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల మద్దతుతో రాష్ట్రవ్యాప్తంగా దశలవారీ ఉద్యమాలను చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. వైటీపీఎస్ ప్రైవేటీకరణ వల్ల ఉద్యోగుల భద్రత, ప్రజలకు అందుతున్న విద్యుత్ సేవలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు.




ఈ సందర్భంగా టీజీపీ జేఏసీ కోకన్వీనర్ శ్రీధర్, నాయకుడు మహేష్ మాట్లాడుతూ... ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, ప్రైవేటీకరణ నిర్ణయాలను ఉపసంహరించుకునే వరకు ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, ధర్నాలు, మహాధర్నాలు నిర్వహించేందుకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసినట్లు తెలిపారు. సమావేశంలో వివిధ జిల్లాలకు చెందిన జెన్కో, ట్రాన్స్‌కో, డిస్కమ్‌ల నాయకులు పాల్గొని ఉద్యమ విజయానికి సమిష్టిగా కృషి చేయాలని తీర్మానించారు.




# యూరియా బుకింగ్ మొబైల్ యాప్‌ను రద్దు చేయాలి

**- అఖిల భారత ఐక్య రైతు సంఘం డిమాండ్**

జూలూరుపాడు, ప్రభాతవార్త, జూలై 2:



వ్యవసాయ సీజన్లో పంటల సాగుకు ప్రధానంగా అవసరమైన యూరియా ఎరువు కోసం రైతాంగం తీవ్రంగా ఇబ్బంది పడుతుందని, ఇందుకు కారణమైన యూరియా బుకింగ్ మొబైల్ యాప్ ను తక్షణమే రద్దు చేయాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం ( ఏఐయుకెఎస్ ) జిల్లా సహాయ కార్యదర్శి బానోతు ధర్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ శ్రీనివాస్ కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా బుకింగ్ మొబైల్ యాప్ ను రద్దు చేయడంతో పాటు, ఏజెన్సీలో భూములకు పట్టాలు లేని రైతులు, కౌలు రైతులకు యూరియాతో పాటు డిఏపి వంటి ఎరువులు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాలను అరికట్టాలని, ఎరువులు, విత్తనాల అధిక ధరలను తగ్గించాలని ప్రభుత్వానికి చేశారు. అంతేగాక గ్రామీణ ప్రాంత ప్రజలకు సెల్ ఫోన్ లేకపోవడం, ఉన్నా కానీ కొంతమందికి వాడకం తెలవకపోవడం, మరికొన్ని మారుమూల ప్రాంతాల్లో సిగ్నల్ లేకపోవడంతో యూరియా యాప్ తో రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల నాయకులు లింగాల వీరభద్రం, గుగులోతు సేవియా, ఇరుపా రాములు, కల్తి నాగేశ్వరావు, లింగ బాబురావు, నవీన్, పలువురు రైతులు పాల్గొన్నారు.

# బూడిద,బొగ్గు నిర్వహణ ప్రభుత్వ ఆధ్వర్యంలోనే కొనసాగించాలి

**- తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల జాక్**

పాల్వంచ టౌన్,జూలై 2,ప్రభాతవార్త : యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలోని బూడిద నిర్వహణ విభాగం (ఏహెచ్‌పీ),బొగ్గు నిర్వహణ విభాగం (సీహెచ్‌పీ) నిర్వహణను ప్రైవేట్ సంస్థలకు అప్పగించే ప్రతిపాదనను ప్రభుత్వం విరమించుకుని, తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ (టీజీజెన్‌కో) ఆధ్వర్యంలోనే కొనసాగించాలని తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల జాక్ (టీజాక్) డిమాండ్ చేసింది.ఈ మేరకు గురువారం కొత్తగూడెం థర్మల్ విద్యుత్ కేంద్రం ప్రాంగణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద వదో రోజు శాంతియుత నిరసన కార్యక్రమాన్ని ఉద్యోగులు కొనసాగించారు.నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ,విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లోని కీలక విభాగాలను ప్రభుత్వ రంగ ఉద్యోగులు ఎన్నో ఏళ్లుగా సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. బూడిద,బొగ్గు నిర్వహణ విభాగాల్లో ఉద్యోగులకు తగిన అనుభవం,సాంకేతిక నైపుణ్యం ఉందని,ఈ విభాగాలను ప్రభుత్వ రంగంలోనే ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించే పూర్తి సామర్థ్యం టీజీజెన్‌కోకు ఉందని పేర్కొన్నారు.అందువల్ల యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలోని ఈ రెండు విభాగాలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించకుండా ప్రభుత్వ ఆధ్వర్యంలోనే కొనసాగించాలని రాష్ట్ర



ప్రభుత్వాన్ని కోరారు.యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష ్యంతో ఏర్పాటు చేసిన ప్రాజెక్టు అని గుర్తు చేశారు.కీలక విభాగాలు ప్రభుత్వ రంగంలోనే కొనసాగితే సంస్థ సామర్థ్యం పెరగడంతో పాటు ఉద్యోగుల భద్రత,స్థానిక ప్రజల ప్రయోజనాలు,ప్రజా ఆస్తుల పరిరక్షణకు దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు.ఈ నిరసనలో తెలంగాణ విద్యుత్ ఇంజినీర్ల సంఘం,తెలంగాణ విద్యుత్ సహాయ ఇంజినీర్ల సంఘం,తెలంగాణ డిప్లొమా విద్యుత్ ఇంజనీర్ల సంఘం, తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం,తెలంగాణ ముస్లిం ఉద్యోగుల సంక్షేమ సంఘంతో పాటు వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలోని బూడిద, బొగ్గు నిర్వహణ విభాగాలకు సంబంధించిన టెండర్ ప్రక్రియను ప్రభుత్వం పునఃసమీక్షి ంచి,నిర్వహణను టీజీజెన్‌కో ఆధ్వర్యంలోనే కొనసాగించేలా నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల జాక్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

# పదవీ విరమణ పొందిన ఉద్యోగులు సమాజ సేవ చేయాలి

**- డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ కొత్వాల..**

పాల్వంచ టౌన్, జూలై 2 ప్రభాతవార్త: ఉద్యోగులు పదవి విరమణ పొందిన తర్వాత సమాజ సేవ చేయాలని డి.సి.ఎం.ఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, సొసైటీ అధ్యక్షులు శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ కే.టీ.పీ.ఎస్ లో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ గా పనిచేసి పదవీ విరమణ పొందిన బొలగాని శ్రీనివాసరావు ను గురువారం కొత్వాలతో పాటు కాంగ్రెస్ నాయకులు శాలువా, బొకేలతో, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ



మాజీ జెడ్.పి.టి.సి సభ్యులు యర్రంశెట్టి ముత్యయ్య, రిటైర్డ్ ఎ.డి.ఈ, వై.వెంకటేశ్వరరావు మహిపతి శ్రీనివాసరావు, ఉత్తాసేన్ గౌడ్, ఉప్పునూరి సాదు, బూసి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నాగక్రిష్ణ**

జూలూరుపాడు, ప్రభాతవార్త, జూలై 2: విద్యారంగ సమస్యల పరిష్కారానికి అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నాగకృష్ణ డిమాండ్ చేశారు. గురువారం జూలూరుపాడులోని సీపీఎం పార్టీ కార్యాలయంలో సంఘం మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పలు పాఠశాలలు, హాస్టళ్లలో మౌలిక వసతులు దయనీయంగా ఉన్నాయని అన్నారు. సరైన సదుపాయాలు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలను సకాలంలో విద్యార్థులకు అందజేయడంలో విద్యాశాఖ విఫలం చెందిందని ఆరోపించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంతోపాటు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కన్వీనర్ గా తరుణ్ ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో మండల నాయకులు పృథ్వి, పవన్ కుమార్, శ్రీను, విష్ణు, చరణ్ పాల్గొన్నారు.



# వినోబానగర్ ప్రాంతంలో చిరుత సంచారం కలకలం

**- చిరుతపులి ఆనవాళ్లు కావని అటవీశాఖ నిర్ధారణ**

**- ప్రజలు ఆందోళన చెందొద్దు, కానీ అప్రమత్తంగా ఉండాలి**

**- ఇంచార్జ్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్వి**

జూలూరుపాడు, ప్రభాతవార్త, జూలై 2:



మండల పరిధిలోని వినోబానగర్ అటవీ ప్రాంతంలో చిరుత పులి సంచారం అనే విషయం పరిసర గ్రామాల పరిధిలో గురువారం కలకలం రేపింది. ఏన్కూరు మండలం అక్కినాపురం తండాకు చెందిన ఓ రైతు తన వ్యవసాయ పొలానికి వెళ్లగా, అడవి జంతువుకు చెందిన కాలి ముద్రలను గమనించాడు. ఇంతలోనే ఆ ప్రాంతంలో చిరుత పులి సంచరించిందనే వదంతులు కూడా వేగంగా వ్యాప్తి చెందాయి. విషయాన్ని రైతు వెంటనే గ్రామస్తులతోపాటు అటవీశాఖ ఉద్యోగులకు సమాచారాన్ని అందించాడు. జూలూరుపాడు ఇంచార్జ్ ఎఫ్ఆర్ఓ తేజస్వి ఆదేశాల మేరకు వినోబానగర్ బీట్ ఆఫీసర్



బాలాజీ రైతులతో కలిసి అడవి జంతువు సంచరించిన అనుమానాస్పద ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. పొలంలో కనిపించిన జంతువు కాలి ముద్రల పరిశీలనతో పాటు, సమీపంలోని ఓ చెట్టుపైకి జంతువు ఎక్కిన ఆనవాళ్లను కూడా సేకరించారు. ఈ సందర్భంగా జూలూరుపాడు ఇన్చార్జ్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్వి మాట్లాడుతూ సమీప గ్రామాల ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కానీ అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. సేకరించిన ఆనవాళ్ల ప్రకారం చిరుత పులి సంచారం కాదని, నక్కకు చెందిన కాలి ముద్రలుగా ప్రాథమికంగా నిర్ధారించినట్లు తెలిపారు. అయినా వినోబానగర్ అటవీ ప్రాంతంలో నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు. అటవీ ప్రాంత సరిహద్దు వ్యవసాయ భూముల్లో జంతువుల అనుమానాస్పద ఆనవాళ్లు కనిపిస్తే వెంటనే అటవీశాఖ ఉద్యోగులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.

# మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ పథకం పేరు మార్చడం దుర్మార్గం

- జాతిపితను అవమానించిన మోడి
- ఆ ఐదు గ్రామపంచాయితీలు తెలంగాణకు ఇవ్వాలి
- కరకట్ట నిర్మాణాన్నిపూర్తి చేయాలి
- పేదల భూ సమస్యల పరిష్కారానికి ఐఖ్యపోరాటాలు
- ఈ నెల 7,8,9 తేదీల్లో సిపిఐ ఉమ్మడి జిల్లా రాజకీయ శిక్షణా తరగతులు
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా



**భద్రాచలం, టౌన్ ప్రభాతవార్త:** మహాత్మాగాంధీ గ్రామీణ జాతీయఉపాధిహామీ పథకం పేరును కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం విబిజి రామ్జీజీ పథకంగా పేరు మార్చడం దుర్మార్గమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్కే సాబీర్ పాషా అన్నారు. గురువారం స్థానిక రాఘవనియలం రెడ్ల సత్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధిహామీ పథకాన్ని కేంద్రప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కుట్రలను పన్నిందని, కేంద్ర బడ్జెట్లో నిధులు కోతను పెట్టారని, కొన్ని దేశాల్లో ఒకరకమైన చెల్లింపులు ఉంటే ఇంకొన్ని రాష్ట్రాల్లో ఇంకోరకమైన చెల్లింపులు చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలోని ప్రజలంతా ఒక్కటే అయినప్పుడు వేర్వేరు వేతనాలు ఏంటని ప్రశ్నించారు. ఈ పథకం ఉద్దేశ్యాన్ని నీరుగార్చే పద్దతి మానుకోవాలని, నిధులను పెంచాలన్నారు. రాష్ట్ర విభజన సమయంలో ఏపిలో కలిపిన ఐదు పంచాయితీలని తెలంగాణకు ఇవ్వాలని అన్నారు. ఈ సమస్య పరిష్కారంలో కోసం అనేక పోరాటాలు, పాదయాత్రలు చేశామని చెప్పారు. అధికార రాజకీయ పార్టీల నాయకులు దీనిపై స్పష్టమై వైఖరిని ప్రదర్శించాలని, రెండు తెలుగు రాష్ట్రాలు కేంద్రంతో చర్చలు జరిపి సమస్యకు పరిష్కారం చూపాలన్నారు. ఇక్కడి అభివృద్ధి చేసేందుకు కనీసం జాగకూడా లేదని, ఆ ఐదు వంచాయితీలు కలవడం ద్వారా వందలాది ఎకరాల భూమి వస్తుందని, తద్వారా అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. భద్రాద్రి అభివృద్ధిని గత పాలకులు విస్మరించారని, రామాలయాభివృద్ధికి ఇచ్చిన మాటను నిలుపుకోలేదన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రామాలయాభివృద్ధికి నిధులు విడుదల చేయడం సంతోషమని, ఆ నిధులు దుర్వినియోగం కాకుండా నాణ్యతతో కట్టడాలు కట్టాలని కోరారు. గోదావరి వరదల సమయం ఆసన్నమైందని, అసంపూర్తిగా ఉన్న కరకట్ట నిర్మాణాన్నిపూర్తి చేసి వరద నీరు పట్టణంలోకి ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతల ప్రజలను ఆదుకోవాలని, వారికి ఎత్తైన ప్రదేశాల్లో ఇండ్లు కట్టించి ఇవ్వాలన్నారు. 2022 గోదావరి వరదల సమయంలో భద్రాచలం పర్యటనకు వచ్చిన కేసిఆర్ నిర్వాసిత కాలనీలు కట్టిస్తామని హామీ ఇచ్చి మాట తప్పారని, ప్రస్తుత ప్రభుత్వం అందుకు పూనుకోవాలన్నారు. పేదలు ఎదుర్కొంటున్న భూ సమస్యలపై వామపక్ష పార్టీలు ఐఖ్యపోరాటాలు సాగిస్తున్నాయని, ఇందులో భాగంగా ఈనెల 6వ తేదిన ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని తలపెట్టామని చెప్పారు. పేదవానికి ఇళ్లు, ప్రతి గుడెసకు పట్టా అనే నినాదంతో 9 కమ్యూనిస్టు పార్టీల ఐఖ్య పోరాటంగా ఇది సాగుతుందన్నారు. ప్రభుత్వాలు ప్రజల మౌలిక సమస్యల పరిష్కారానికి అలోచన చేయాలని తెలిపారు. పోడు భూముల సమస్యలను గత పాలకులు కొద్దిగా వరిష్కరించినా ఇకా చాలా వరకు అలానే ఉందని, 2 లక్షల 40 వేల ఎకరాలకు జిల్లాలో ఇంకా పట్టాలివ్వాలని తెలిపారు. తరతరాలుగా ఇక్కడే నివాసం ఉంటున్న గిరిజనేతర పేదలు కూడా హక్కు పత్రాలు పొందేందుకు చట్టం అమోదయోగ్యంగా ఉందని, దీనిని పాలకులు పరిష్కరించాలని కోరారు. ఆర్ఎఫ్ పట్టాలు ఉన్న భూములకు విద్యుత్ సదుపాయాన్ని కల్పించాలని, సాగువిషయంలో అటవీశాఖ కొర్రీలు మానుకోవాలని డిమాండ్ చేశారు. సీతమ్మసాగర్, సీతమ్మసాగర్ ప్రాజెక్టుల వల్ల ఇక్కడి ప్రజలకు ఏ మాత్రం లాభం లేదని, ఒక్క ఎకరాకి కూడా సాగునీరు పారే పరిస్థితి లేదన్నారు. ఈ జిల్లాలోని గోదావరి జలాలను ఇతర ప్రాంతాలకు తరలించుకు పోతున్న పాలకులు ఈ ప్రాంతానికి కూడా ప్రయోజనాలు జరిగేలా చూడాలన్నారు. ప్రతీ అంశాన్ని ఎంఎల్ఏ కూనంనేని ప్రాంతాలకు అతీతంగా అనేక సమస్యలను అసెంబ్లీలో లేవనెత్తి వరిష్కారానికి కృషి చేస్తున్నారని చెప్పారు. జిల్లాకు జరుగుతున్న అన్యాయాలను పాలకులకు తెలిసే విధంగా పోరాటాల కేంద్రమైన భద్రాచలంలో ఈనెల 7,8,9 తేదీల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా సిపిఐ రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్ పోరాటాల రూపకల్పన ఇక్కడి నుండే ప్రారంభం కానుందని మొదటి రెండు రోజులు కమ్మ సత్రంలో చివరి రోజైన 9వ తేది రాఘవ నిలయం రెడ్ల సత్రంలో ఉంటుందన్నారు. ఈ శిక్షణా తరగతులను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు ప్రారంభిస్తారని, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, మన కర్తవ్యం అనే అంశాన్ని బోధిస్తారన్నారు. అదేవిధంగా మార్క్సిజం సమకాలీన సమాజంలో దాని పాత్ర అనే అంశాన్ని యుగల్ రాయలు, తీవ్ర ఆర్థిక సంక్షోభంలో భారతదేశం, పర్యవసానాలు అనే అంశపై మోహన్ రెడ్డి, భారతీయ చరిత్ర, సంస్కృతి, అర్ఎస్ఎస్ వక్రీకరణను సోమసుందర్, మతం మతోన్మాదం, కేంద్రంలో అమలువుతున్న హిందుత్వ ఎజెండా పై ఎస్ వేణుగోపాల్, సిపిఐ ఎదుర్కొంటున్న సవాళ్లు, అధిగమించే మార్గాలపై ప్రెస్ అకాడమి చైర్మన్ కె శ్రీనివాసరెడ్డి, భారత కమ్యూనిస్టు పార్టీ విప్లవోద్యమ చరిత్ర పై చలసాని వెంకటరామారావు, విప్లవపార్టీ ఆవశ్యకత, పార్టీ, ప్రజా సంఘాల నిర్మాణం పై బాగం హేమంతరావు బోధించనున్నారు. ఈ మూడు రోజుల శిక్షణా తరగతులను జయప్రథం చేసేందుకు అంతా కృషి చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాదం, కల్లూరి వెంకటేశ్వరాలు, జిల్లా కార్యవర్గ సభ్యులు నరాటి ప్రసాద్, వీశంశెట్టి పూర్ణ చంద్రరావు, మువ్వా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## కాపాస్ కాంతి(అధిక పత్తి ఉత్పాదకత) పథకం కింద రైతులకు ఉచితంగా పత్తి విత్తనాలు

- మండల వ్యవసాయ అధికారి బోయినపల్లి సాయి శివ

**ఎర్రుపాలెం, జులై 2, ప్రభాతవార్త:**



జాతీయ ఆహార భద్రత పథకం (202627) ద్వారా అధిక సాంద్రతసాగు విధానం(బీదీశిలీ), దగ్గరి సాలు(దిలీ) పద్దతి మరియు సమగ్ర పంట యాజమాన్య(।దిలీ) సాగు పద్ధతుల ద్వారా పత్తి ఉత్పాదకతను పెంచాలనే లక్ష్యంతో రైతులకు పత్తి విత్తనాలను ఉచితంగా పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది అని తెలిపారు. అధిక సాంద్రత సాగు విధానం(బీదీశిలీ)లో ఒక ఎకరాకు 6 ప్యాకెట్లు, 90 15 సెం.మీ దూరంతో వేసుకోవాలి. దగ్గరి సాలు పద్ధతిలో(దిలీ) ఒక ఎకరాకు 4 ప్యాకెట్లు, 90 30 సెం.మీ దూరంతో వేసుకోవాలి. సమగ్ర పంట యాజమాన్య(।దిలీ) సాగు విధానంలో ఒక ఎకరాకు 2 ప్యాకెట్లును 90 60 సెం.మీ దూరంతో వేసుకోవడం ద్వారా మంచి దిగుబడులు పొందవచ్చుఅని తెలిపారు. ఆసక్తి వున్న రైతులు_) పట్టాదారు పాసుబుక్ జిరాక్స్_) ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి(ఏఈవో)ని సంప్రదించగలరు. ఒక రైతుకు గరిష్టంగా 2.5 ఎకరాల వరకు ఉచితంగా పత్తి విత్తనాలు అందించడం జరుగుతుంది కావున రైతులు సద్వినియోగం చేసుకోగలరు.

## అంగరంగ వైభవంగా ఆలయ జీవద్వజ ప్రతిష్ట

**ఎర్రుపాలెం, జులై 2, ప్రభాతవార్త:**



శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం జమలాపురం నందు జీర్ణోదరణ, ధ్వజ ప్రతిష్ట సహిత మహా కుంభాభిషేకం కార్యక్రమములో భాగంగా ఈరోజు ఉదయం 0700 ని"లకు ప్రాత:కాల పూజలు, బలిహరణ అనంతరం శ్రవణా నక్షత్ర యుక్త కర్కాటక లగ్న పుష్కరాంశము నందున సి యు అలివేలుమంగా, పద్మావతి అమ్మవార్లకు మరియు సోమేశ్వర స్వామి వారి ఆలయ జీవద్వజ ప్రతిష్ట సుముహూర్తమునా భక్తుల గోవింద నామ స్మరణల మధ్య ధ్వజ ప్రతిష్ట అంగరంగ వైభవంగా నిర్వహించటం జరిగినది. ఇట్టి ప్రతిష్టా కార్యక్రమమునకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు శ్రీ వెంకటేశ్వర అన్నదాన సేవా కమిటీ వారు అన్నదానం నిర్వహించడం జరిగినది. అన్నదాన కార్యక్రమంలో సుమారు 12000 వేల మంది భక్తులు అన్న ప్రసాదం స్వీకరించినారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ ఎం.వీరస్వామి గారు, ఆలయ కార్యనిర్వాహణాధికారి కొత్తూరు జగన్ మోహన్ రావు, వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల విజయ దేవ శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ, వకుళ మాత స్టేడియం నిర్మాణదాత తుళ్లూరు కోటేశ్వరరావు, గ్రామస్తులు భక్తులతో పాటుగా ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ సీనియర్ నేత మసూద్ మృతి...



**కొత్తగూడెం టౌన్, జూలై 2 ప్రభాతవార్త:** జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, 54వ డివిజన్ మాజీ కౌన్సిలర్ షేక్ మసూద్ అనారోగ్యంతో హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మృతి చెందారు. ఆయన మరణవార్త తెలిసిన వెంటనే కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, డివిజన్ ప్రజలు, స్నేహితులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాజకీయాల్లో విశేష అనుభవం కలిగిన షేక్ మసూద్, 54వ డివిజన్ కౌన్సిలర్‌గా పనిచేసిన కాలంలో ప్రజాసేవకు ప్రాధాన్యతనిస్తూ వార్డు అభివృద్ధికి కృషి చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపుతూ స్థానికుల అభిమానాన్ని సంపాదించుకున్నారు. పట్టణానికి చెందిన మాజీ టీడీపీ పట్టణ అధ్యక్షుడు, మాజీ 22వ వార్డు కౌన్సిలర్, కాంగ్రెస్ సీనియర్ నేత ఎస్కే మసూద్ (మసూద్ భాయ్) కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు. ఈ వార్త తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు, స్నేహితులు, రాజకీయ నాయకులు, అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. రాజకీయ నాయకుడిగా మాత్రమే కాకుండా, ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలిచే వ్యక్తిగా మసూద్ భాయ్‌కు మంచి గుర్తింపు ఉంది. ఎవరైనా ఆపదలో ఉన్నారని తెలిసినా వెంటనే స్పందించి సహాయం చేసే గుణం ఆయన సొంతం. ప్రజలతో కలిసిమెలిసి ఉండే ఆయన నిరాడంబర స్వభావం, చిరునవ్వు, సేవాభావం అందరి మనసుల్లో చెరగని ముద్ర వేసాయి. మసూద్ భాయ్ మరణంతో కొత్తగూడెం పట్టణం ఒక మంచి నాయకుడిని, సమాజం ఒక సేవాతత్పరుడిని కోల్పోయిందని ఆయనను సన్నిహితంగా తెలిసిన వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పాఠశాలను సందర్శించిన ఆర్‌జేడీ మధన్, డీఈఓ వసంతి

**పినపాక, ప్రభాతవార్త, జూలై 2:** మండల పరిధిలోని జానంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ప్రాంతీయ సంయుక్త విద్యా సంచాలకులు (ఆర్‌జేడీ) మధన్, జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) వసంతి గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అమలవుతున్న విద్యా కార్యక్రమాలు, విద్యార్థుల హాజరు, బోధన విధానాలు, మౌలిక వసతులు, పరిశుభ్రత, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి అభ్యాస స్థాయిని తెలుసుకుని పలు ప్రశ్నలు అడిగారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు మరింత కృషి చేయాలని, ప్రతి విద్యార్థి అభ్యాస ఫలితాలను మెరుగుపరిచేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. పాఠశాలలో ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని, పరిశుభ్రమైన వాతావరణాన్ని కొనసాగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఎంఈఓ కొమరం నాగయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ లక్ష్మి ౣ, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.



# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**- కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**

కొత్తగూడెం, జూలై 2 (ప్రభాతవార్త):





జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో డాక్టర్లు, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి, విధుల నిర్వహణ తీరుపై ఆరా తీశారు. సిబ్బంది ఎన్ని షిఫ్టుల్లో సేవలు అందిస్తున్నారో తెలుసుకున్నారు. అనంతరం ప్రసూతి వార్డు, జనరల్ వార్డుతో పాటు పలు విభాగాలను సందర్శించిన కలెక్టర్, చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడి వైద్య సేవల నాణ్యత, మందుల లభ్యత, వైద్యులు, సిబ్బంది స్పందనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రసూతి వార్డులో మూడు షిఫ్టుల్లో వైద్య సేవలు అందిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన, సకాలంలో వైద్య సేవలు అందేలా వైద్యులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారు. రోగులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులు, ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. రాధామోహన్, డివైసీఎస్ఆర్ఎంఓ డాక్టర్ సీతారాం, ఆర్ఎంఓ డాక్టర్ చైతన్య, కొత్తగూడెం తహసీల్దార్ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## మణుగూరు పీకే ఓసీ బిడ్ వేలంలో సింగరేణి తప్పనిసరిగా పాల్గొనాలి

**- కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తోంది**

**అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**- సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం**

కొత్తగూడెం, జూలై 2 (ప్రభాతవార్త):



స్థానిక బీఎంఎస్ భవన్‌లో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఏబికేఎంఎస్-బీఎంఎస్) కార్పొరేట్ ఏరియా అధ్యక్షులు రామ్ సింగ్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏబికేఎంఎస్ కార్యదర్శి, నేషనల్ డస్ట్ ప్రివెన్షన్ కమిటీ సభ్యులు పి. మాధవ నాయక్, యూనియన్ అధ్యక్షులు అప్పాని శ్రీనివాస్ మాట్లాడుతూ... మణుగూరు పీకే ఓసీ-॥ డిప్ సైడ్ ఎక్స్టెన్షన్ ప్రాజెక్టు సింగరేణికి అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఫైనాన్షియల్ బిడ్ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో, ఈ నెల 7వ తేదీలోపు సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో తప్పనిసరిగా బిడ్‌లో పాల్గొని, సమర్థవంతమైన వ్యూహంతో ఈ ప్రాజెక్టును సాధించేందుకు అన్ని విధాలుగా కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. కేంద్ర బొగ్గు, గనుల మంత్రిత్వ శాఖ ఈ ప్రాజెక్టు విషయంలో సింగరేణికి అనుకూల దృక్పథంతో ఉందని, అయితే తుది కేటాయింపులో ఫైనాన్షియల్ బిడ్ అత్యంత కీలకమైన అంశమని వారు పేర్కొన్నారు. అందువల్ల ఈ అవకాశాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ చేజారనీయరాదని స్పష్టం చేశారు. మణుగూరు ప్రాంతంలో ప్రస్తుతం కొనసాగుతున్న గనులలో బొగ్గు నిల్వలు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయని, ఈ పరిస్థితిలో పీకే ఓసీ-॥ డిప్ సైడ్ ఎక్స్టెన్షన్ ప్రాజెక్టు సింగరేణికి దక్కకపోతే భవిష్యత్తులో మణుగూరు ప్రాంతంలో సంస్థ కార్యకలాపాలు, వేలాది మంది కార్మికుల ఉపాధి, స్థానిక ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం సమన్వయంతో తక్షణ చర్యలు తీసుకుని ఫైనాన్షియల్ బిడ్‌లో పోటీగా పాల్గొని మణుగూరు పీకే ఓసీ-॥ డిప్ సైడ్ ఎక్స్టెన్షన్ ప్రాజెక్టును సింగరేణి కైవసం చేసుకునేలా అన్ని చర్యలు చేపట్టాలని ఏబికేఎంఎస్-బీఎంఎస్ గట్టిగా డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో పి. మాధవ నాయక్, అప్పాని శ్రీనివాస్, జి.వి. కృష్ణారెడ్డి, టీఎస్ పవన్ కుమార్, అజ్మీర వెంకటేశ్వర్లు, బి రాంసింగ్, మొగిలి పాక రవి, నర్సింగరావు, నరేష్, బాలకృష్ణ, శ్రవణ్ కుమార్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సన్మానం...

లక్ష్మీదేవిపల్లి, జూలై 2 (ప్రభాతవార్త):



మండలం చాతకొండ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్సి 2026 మార్చిలో జరిగిన పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందన సభ ను గురువారం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ఆది కోటేశ్వరరావు మండలంలో మొదటి ర్యాంకు 600 కి 562 మార్కులు సాధించి జిల్లాలో 9వ ర్యాంకు మండలంలో ఫస్ట్ ర్యాంక్, ట్రిబుల్ ఐటీ బాసరలో సీటు సాధించిన ఉప్పునూరి ప్రవిత కు 5000 నగదు అందజేశారు. మండల రెండవ ర్యాంకు 515 మార్కులు సాధించిన కాలంగుల రేణుకకు 2500 మండలంలో, 502 మార్కులతో నాలుగో ర్యాంకు సాధించిన కొల్లపూడి ప్రణీత కుమారికి 2500 రూపాయలు బహుకరించారు. శ్రీ రామచంద్ర కాలేజీ రిటైర్డ్ లెక్చరర్ బి కృష్ణయ్య మొదటి బహుమతి 4000 రూపాయలు, రెండవ బహుమతి మూడువేల రూపాయలు, మూడవ బహుమతి 2000 రూపాయలు, నాలుగో బహుమతి వెయ్యి రూపాయలు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఈశ్వరమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించడం జరిగింది

## వీబీజీరామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి

చుంచుపల్లి, జూలై 2 (ప్రభాతవార్త):



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని, వి.బి.జి రామ్ జీ చట్టాన్ని రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నవరపు కనకయ్య డిమాండ్ చేశారు. గురువారం నాడు చుంచుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా వీబీజీరామ్ జి చట్టాన్ని తీసుకొచ్చిందని విమర్శించారు. కార్పోరేట్ల ప్రయోజనం కోసమే కుట్ర పూరితంగా కొత్త చట్టాన్ని తెచ్చిందన్నారు.మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ పరిధిలో రెక్కాడితే గాని డొక్కాడనటువంటి పేదలు అనేకమంది ఉన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కేంద్రం 90 శాతం నిధులు రాష్ట్రం 10శాతం నిధులు, సంవత్సరానికి 100 రోజుల పనులు, పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు, వేసవి అలవెన్స్, నిరుద్యోగ భృతి లాంటివి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు చేసేదన్నారు. వీటన్నింటినీ రద్దు చేసి రాంజీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం జూలై 1 నుండి అమలు చేస్తున్నదని, కేంద్ర ప్రభుత్వం చెప్పినట్టు 125 రోజుల పనులు గనుక కల్పిస్తే సంవత్సరానికి బడ్జెట్ మూడున్నర లక్షల కోట్లు కేటాయించాలి కానీ ఈ సంవత్సర బడ్జెట్ 95 వేల కోట్లు మాత్రమే కేటాయించింది పనుల్లో కోత విధించడం కోసమే బడ్జెట్ తగ్గించింది. ఉపాధి కూలీలకు అన్యాయం చేసే విబిజి రాంజీ చట్టాన్ని రద్దుచేసి పాత పద్ధతిలోనే ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బాలకృష్ణ, నాయకులు, కార్మికులు ఒరుగంటి లావణ్య, షేక్ అస్రా, లావుడియా మంగ, సఫియా, పద్మ, రమేష్, పర్వీన్, కృష్ణవేణి, ఆఫ్రిన్ ఖాసిం, సంధ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రశ్న రావణ్ అక్రమ అరెస్ట్ పట్ల ఖండన...

**- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**

కొత్తగూడెం టౌన్, జూలై 2 (ప్రభాతవార్త):

ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పై అనుచిత వ్యాఖ్యలు చేశారనే అభియోగంతో ప్రశ్న రావణ్ ను సోమవారం అర్ధరాత్రి హైదరాబాద్ లో చేసిన అక్రమ అరెస్టును ఖండిస్తున్నట్లు జై భీమ్ రావ్ భారత్ పార్టీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ తెలిపారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం మాట్లాడిన మాటలను మాత్రమే ఇటీవల ఏలూరు లో జరిగిన సభలో రావణ్ రిపీట్ చేయడం జరిగిందని, పాలకులకు ఒక న్యాయం సామాన్యులకు ఒక న్యాయం లాగా ఆంధ్రప్రదేశ్ పోలీసులు వ్యవహరించడం సరైనది కాదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని విమర్శించారు. ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా అర్ధరాత్రి అరెస్టు చేయడం రాజ్యాంగంలో లేదని, ఇది ఖచ్చితంగా అక్రమ అరెస్ట్ అని,పక్క రాష్ట్రం నుంచి వచ్చిన పోలీసులు మఫ్టీలో రావడం, అరెస్టు చేయడం పలు అనుమానాలకు తావిస్తుందని ప్రశ్నించే గొంతులను అణిచివేసే వ్యవస్థ కూటమి ప్రభుత్వంలో జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దానికి తెలంగాణ ప్రభుత్వం వంత పడుతున్నట్టుగా అనుమానంగా ఉందని, ఇది తెలంగాణ అస్తిత్వాన్ని,ప్రశ్నించే తత్వాన్ని అణచివేసే ధోరణిలా అనిపిస్తుందన్నారు. పోలీసులు రిమాండ్ కు తరలించగా జైభీమ్ రావ్ భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ వాదనలు వినిపించగా శ్రావణ్ కుమార్ వాదనలతో ఏకీభవించిన కోర్టు బెయిల్ మంజూరు చేయడం జరిగిందని, అయినా మళ్లీ ప్రశ్న రావణ్ ను ఇంకో పోలీస్ స్టేషన్ వారు అరెస్టు చేయడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. రావణ్ కు ఏమైనా జరిగితే దానికి కూటమి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జునరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి వీరు నాయక్, కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు నాగుల రవికుమార్, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు గజ్జల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# రోగికి ప్రాణం పోసే వైద్యుడు దేవుడితో సమానం

- శ్రీ రక్షా హాస్పిటల్ డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు
- డాక్టర్స్ డే సందర్భంగా ప్రముఖ వైద్యులకు లయన్స్ క్లబ్
- శ్రీరక్ష చారిటీ సంయుక్త ఆధ్వర్యంలో

సేవామూర్తులకు సన్మానం



ఖమ్మం వైద్య విభాగం, జూలై 2(ప్రభాతవార్త): రోగికి వైద్యం అందించి ప్రాణాలు కాపాడితే ఆ రోగికి కుటుంబ సభ్యులకు వైద్యుడు దేవుడిలా చూస్తారని శ్రీ రక్షా హాస్పిటల్ గోంగూర వెంకటేశ్వర్లు అన్నారు.వైద్యో నారాయణో హరి అనే భారతీయ సంస్కృతి చెప్పిన మహోన్నత భావాన్ని ఆచరణలో నిలబెడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం నిరంతరం సేవలందిస్తున్న ప్రముఖ వైద్యులను జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా ఘనంగా సత్కరించారు.బుధవారం ఖమ్మం లోని లయన్స్ క్లబ్ భవనంలో లయన్స్ క్లబ్ మరియు శ్రీరక్ష చారిటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నగరానికి చెందిన పలువురు ప్రముఖ వైద్యులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.ఈ సందర్భంగా శ్రీరక్ష చారిటీ వ్యవస్థాపకులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,రోగికి ప్రాణం పోసే ప్రతి వైద్యుడు సమాజానికి దేవుడితో సమానం. వైద్య వృత్తి కేవలం ఉపాధి కాదు, అది మానవత్వానికి చేసే గొప్ప సేవ అని అన్నారు. వైద్యులు తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజల ప్రాణాలను కాపాడేందుకు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారని కొనియాడారు.కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి దుర్గా నాగేశ్వరరావు, గడిపూడి జనార్ధన్ రావు, నాగుల కృష్ణమూర్తి, కోలికమళ్ళ విశ్వేశ్వరరావు, టి. కృష్ణారెడ్డి, వి. వెంకయ్య తదితరులు పాల్గొని వైద్యులకు ఘన సన్మానం చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ ఆచవరపు రాఘవరెడ్డి, డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, డాక్టర్ బొల్లికొండ శ్రీదేవి, డాక్టర్ బోదగల రమేష్ బాబు, డాక్టర్ కూరపాటి ప్రదీప్, డాక్టర్ కుసుమరాజు రవి, డాక్టర్ కంభంపాటి నారాయణ, డాక్టర్ పేర్ల హర్షతేజ, డాక్టర్ పెరుమాళ్ళ నిహాల్, డాక్టర్ అయ్యదేవర రాంబాబు, డాక్టర్ గోంగూర వెంకటేశ్వరరావు, డాక్టర్ షేక్ ఏడుకొండలు తదితర ప్రముఖ వైద్యులు పాల్గొన్నారు.సమాజ ఆరోగ్య పరిరక్షణలో వైద్యుల సేవలు చిరస్మరణీయమని, వారి సేవా తపన భావితరాలకు ఆదర్శమని వక్తలు పేర్కొన్నారు. అనంతరం వైద్యులందరినీ శాలువాలతో సత్కరించి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఐఎన్టీయూసీ నాయకులు మందడపు శ్రీనివాసరావుకు మాతృ వియోగం



ఖమ్మం అర్బన్, జూలై 2(ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం ఐఎన్టియుసి 327 యూనియన్ సీనియర్ కార్మిక నాయకులు మందడపు శ్రీనివాసరావు కు మాతృమూర్తి మందడపు స్వరాజ్యం అనారోగ్యం తో గురువారం మరణించారు.ఈ మున్నూరు కాపు నాయకులు ఖమ్మం నగరం రాపర్తి నగర్ 2 లో వారి ఇంటి వద్దకు వెళ్ళి కీర్తి శేషులు స్వరాజ్యం భౌతికకాయానికి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు కాంగ్రెస్ జిల్లా నాయకులు శెట్టి రంగారావు, జిల్లా అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రం, కోశాధికారి మదూరీ పూర్ణ చందర్ రావు, ట్రస్టు బోర్డు కార్యదర్శి కనిశెట్టి నర్సయ్య, సీనియర్ నాయకులు సముద్రాల శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ రాపర్తి శరత్, జి శ్రీదేవి, దేవిశెట్టి వెంకటేశ్వర్లు,ఆకుతోట ఉపేందర్, కోరం ఉప్పలయ్య,నాంపల్లి శంకరయ్య, స్నిహారెడ్డి తదితరులు ఉన్నారు..అనంతరం వారి కుమారుడు శ్రీనివాస్ కు, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసారు.

# నిరుద్యోగులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి...

- కోఆర్డినేటర్ వెంకట్రావు సోలార్, ఎలక్ట్రిషన్

రంగాల్లో ఉచిత శిక్షణ



అన్నపురెడ్డిపల్లి, జూలై 02,(ప్రభాతవార్త): ఐటిసి ప్రథమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళాను అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం నాడు నిర్వహిస్తామని. కోఆర్డినేటర్ ఎన్ వెంకట్రావు ఒక ప్రకటనలో తెలియజేశారు. అన్నపురెడ్డిపల్లి రైతు వేదికలో జరిగిన సమావేశంలో మండల అభివృద్ధి అధికారిణి ధరావత్ రాజేశ్వరి, సర్పంచులు సమక్షంలో జాబ్ మేళాను ప్రకటించారు. గ్రామపంచాయతీ సర్పంచ్ లకావత్ లక్ష్మి సహకారంతో ఈనెల ఆరో తారీఖున ఏర్పాటు చేస్తున్న జాబ్ మేళాలో నిరుద్యోగులకు సోలార్ ఎలక్ట్రీషన్ రంగాల్లో ఉచిత శిక్షణతో పాటు సర్టిఫికెట్లు ఇచ్చి. పలు ప్రైవేటు సంస్థల్లో ఆకర్షణీయమైన జీతంతో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని. శిక్షణ కాలంలో యూనిఫామ్ ను ఇస్తామని తెలియజేశారు.8 వ తరగతి,9 వ తరగతి,10 వ తరగతి,ఇంటర్, ఐటిఐ,డిగ్రీ,డిప్లమా విద్యను అభ్యసించి. 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు కలిగిన యువకులు అర్హులని తెలిపారు. అర్హత కలిగిన వారు జాబ్ మేళాలో పాల్గొని సంబంధిత విద్యార్హత ధ్రువీకరణ జిరాక్స్ పత్రాలను ఇవ్వాలని. శిక్షణకు 30 మందికి మాత్రమే పరిమితి ఉందన్నారు. నిరుద్యోగులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు లకావత్ లక్ష్మి కొండ్రు సృజన,సంఘవి, ఉప సర్పంచ్ మారగాని అశోక్, సెక్రటరీ ఇబ్రహీం తదితరులు ఉన్నారు.

## జేఏసీ నూతన చైర్మన్‌గా బానోత్ వీరు నాయక్



కొత్తగూడెం టౌన్, జూలై 2 ప్రభాతవార్త: బంజారా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడు గణేష్ నాయక్, కొత్తగూడెం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ బానోత్ లాల్ సింగ్లకు గురువారం సాయంత్రం స్థానిక కొత్తగూడెం క్లబ్‌లో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్యా సంజీవ్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బంజారా ఉద్యోగులు, వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన పదవులు చేపట్టిన నాయకులను శాలువాలు కప్పి, పూలమాలలు వేసి అభినందించారు. ఈ సందర్భంగా బంజారా సంఘాల జేఏసీ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న బానోత్ వీరు నాయక్కు జేఏసీ చైర్మన్ బాధ్యతలను అధికారికంగా అప్పగించారు. సభా వేదికపై ఆయనను ఘనంగా సన్మానించి, నూతన బాధ్యతలు స్వీకరించినందుకు శుభాకాంక్షలు తెలిపారు. వక్తలు మాట్లాడుతూ... బంజారా సమాజ అభివృద్ధి, యువత సాధికారత, విద్య, ఉపాధి అవకాశాల విస్తరణకు జేఏసీ మరింత సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాయకత్వానికి సంఘాల ప్రతినిధులు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, సమాజ అభ్యున్నతికి అంకితభావంతో సేవలందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బంజారా సంఘాల ప్రతినిధులు, సేవాలాల్ సేన సభ్యులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, యువ నాయకులు పాల్గొన్నారు.




## 4 ఎకరాల వరకు ఉన్న రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ

- జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య
- 2.98 లక్షల మంది రైతులకు రైతు భరోసా జమ
- నియోజకవర్గాల వారీగా రైతుల బ్యాంకు

ఖాతాల్లో నేరుగా జమ చేసిన ప్రభుత్వం

ఖమ్మం గాంధీ చౌక్ జూలై 2, ప్రభాతవార్త: వానాకాలం-2026 సీజన్‌కు సంబంధించి 4 ఎకరాల వరకు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం క్రింద ఆర్థిక సహాయాన్ని వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం జిల్లాలో మొత్తం 2,98,513 మంది రైతులకు 255.75 కోట్లు రైతు భరోసా నిధులు జమ చేసినట్లు తెలుపుతూ, నియోజకవర్గాల వారీగా రైతు భరోసా జమ వివరాలు వెల్లడించారు.ఖమ్మం నియోజకవర్గంలో 16,197 మంది రైతులకు రూ.14.69 కోట్లు, పాలేరు నియోజక వర్గంలో 71,029 మంది రైతులకు రూ.58.08 కోట్లు, సత్తుపల్లి నియోజక వర్గంలో 74,682 మంది రైతులకు రూ.62.19 కోట్లు, మధిర నియోజకవర్గంలో 78,832 మంది రైతులకు రూ.66.28 కోట్లు, వైరా నియోజకవర్గంలో 56,673 మంది రైతులకు రూ.53.78 కోట్లు, ఇల్లందు నియోజక వర్గంలోని కామేపల్లి మండలంలోని 1,100 మంది రైతులకు రూ.73 లక్షలు జమ చేసినట్లు పేర్కొన్నారు.రైతు భరోసా పథకం ద్వారా సాగు ప్రారంభ దశలో రైతులకు అవసరమైన పెట్టుబడి సకాలంలో అందడంతో వ్యవసాయ పనులు వేగవంతంగా చేపట్టేందుకు ఈ ఆర్థిక సహాయం దోహదపడుతుందని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. రైతులు తమ బ్యాంకు ఖాతాలను పరిశీలించి ప్రభుత్వం జమ చేసిన రైతు భరోసా మొత్తాన్ని నిర్ధారించుకోవాలని, ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ రైతు భరోసా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి రైతుకు ఈ పథకం ప్రయోజనం అందేలా వ్యవసాయ శాఖ నిరంతరం చర్యలు తీసుకుంటోందని జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సింగరేణి అధికారుల దీక్షలకు బీసీ అసోసియేషన్ సంఘీభావం

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 02: సింగరేణి అధికారుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలకు మణుగూరు ఏరియాలో సింగరేణి బీసీ ఎంప్లాయీస్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. గురువారం మణుగూరులో ఏర్పాటు చేసిన దీక్షా శిబిరాన్ని అసోసియేషన్ ప్రతినిధులు సందర్శించి సంఘీభావం తెలిపారు. అధికారుల డిమాండ్లను యాజమాన్యం తక్షణమే పరిష్కరించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎంప్లాయీస్ అసోసియేషన్ మణుగూరు ఏరియా కమిటీ, సెంట్రల్ కమిటీ సభ్యులతో పాటు పెద్ద సంఖ్యలో బీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.



# మణుగూరులో వరి నాట్లు

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 02:** మణుగూరు మండలం



గుట్టమల్లారం గ్రామంలో వరి పంట నాట్లు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి హాజరైన వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈవో ) డా. కొమరం లక్ష్మణరావు రైతులకు వరి నాట్లలో పాటించాల్సిన శాస్త్రీయ సాగు విధానాలపై అవగాహన కల్పించారు. నాట్ల సమయంలో సరైన మొక్కల మధ్య దూరం పాటించడం, నీటి యాజమాన్యం మరియు సమతుల్య ఎరువుల వినియోగం తదితర అంశాల ప్రాధాన్యతను ఆయన వివరించారు. రైతులు అధిక దిగుబడులు సాధించేందుకు వ్యవసాయ శాఖ అందించే సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు బానోత్ కోటేశ్వరరావు,బంతుల శ్రీను, కోర్సా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అశ్వాపురం మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఓరుగంటి రమేష్ బాబు

**అశ్వాపురం, ప్రభాతవార్త, జూలై 02:**



పినపాక నియోజకవర్గం అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఓరుగంటి రమేష్ బాబు నియమితులయ్యారు. ఎన్నికల్లో ముందుండి పార్టీ గెలుపునకు కృషి చేస్తూ, స్థానిక ఎమ్మెల్యే,పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటున్న ఓరుగంటి రమేష్ బాబు సేవలను గుర్తించి అధిష్ఠానం బాధ్యతలు అప్పగించింది. ఈ సందర్భంగా గురువారం నూతన మండల అధ్యక్షులు ఓరుగంటి రమేష్ బాబు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన టీపీసీసీ అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,రాష్ట్ర రెవిన్యూ శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్నల కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారానికి, పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.ఈ నియామకాల పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ వారికి అభినందనలు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే సిపిఐ ధ్యేయం

- సిపిఐ కృషితో 108 సౌకర్యం
- సిపిఐ కార్యదర్శి తోగటి కుమార్

**పినపాక,ప్రభాతవార్త,జూలై 2:**



ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సిపిఐ పార్టీ పోరాడుతుందని ఆ పార్టీ మండల కార్యదర్శి తొక్కటి కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జానంపేట పరిసర ప్రాంతాల ప్రజల అత్యవసర వైద్య సేవల కోసం గతంలో కేటాయించిన 108 అంబులెన్స్ ను మణుగూరుకు తరలించడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, దీనిపై సిపిఐ నిరంతరాయంగా చేసిన పోరాటాలు ఎట్టకేలకు ఫలించాయని అయన హర్షం వ్యక్తం చేశారు.జానంపేట నుంచి తరలివెళ్లిన 108 వాహనాన్ని తిరిగి ఇక్కడికే రప్పించాలని సిపిఐ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు చేశామని ఆయన గుర్తుచేశారు.ప్రజల ప్రాణాలు కాపాడటంలో అత్యవసర వైద్యశానికి 108 వాహనం ఎంతో అవసరం అని ఈ సమస్య పై తాను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లినట్లు కుమార్ తెలిపారు.ఈ విషయమై కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు,సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా ప్రత్యేక చొరవ తీసుకున్నారన్నారు. వారు నేరుగా జిల్లా వైద్యాధికారి,జిల్లా కలెక్టర్లతో మాట్లాడి, జానంపేట ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను వివరించి, అంబులెన్స్ను పునరుద్ధరించాలని ఒత్తిడి తెచ్చారని జానంపేట,పరిసర గ్రామాల ప్రజల పక్షాన నిలబడి ఈ విజయాన్ని సాధించిపెట్టిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు,జిల్లా కార్యదర్శి సాబీర్ పాషాకు, స్పందించి సమస్యను పరిష్కరించిన జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య అధికారులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఈ నెల 10 వరకు ఐటీఐ ప్రవేశాల గడువు పొడిగింపు

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 02:**



మణుగూరు ప్రభుత్వ ఐటీఐ, ఏటీసీలో మొదటి విడత ప్రవేశాల దరఖాస్తు గడువును ఈ నెల 10వ తేదీ వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ ఓ. సారంగపాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పినపాక నియోజకవర్గ పరిధిలోని ఐటీఐలో ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, డీజిల్ మెకానిక్ కోర్సులు... అలాగే ఏటీసీలో సీఎన్సీ, ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్, మెకానికల్ ఎలక్ట్రిక్ వెహికల్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ వంటి అధునాతన కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, పూర్తి వివరాలకు మణుగూరు ఐటీఐ కార్యాలయంలో గానీ లేదా 9701245993, 9848853255 ఫోన్ నంబర్లలో గానీ సంప్రదించాలని ఆయన కోరారు.

# నాలుగో రోజుకు చేరిన సింగరేణి అధికారుల దీక్ష

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 02:**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో సింగరేణి అధికారుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం నాటికి నాలుగో రోజుకు చేరుకున్నాయి. తమకు కోల్ ఇండియా తరహాలో పే అప్‌గ్రేడేషన్‌ను వర్తింపజేయాలని, గత రెండేళ్ల పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే (పీఆర్‌పీ) బకాయిలను వెంటనే విడుదల చేయాలని అధికారులు డిమాండ్ చేస్తున్నారు. గత రెండేళ్లుగా వినతిపత్రాలు ఇచ్చినా స్పందన లేకపోవడంతోనే ప్రజాస్వామ్యబద్ధంగా దీక్షలకు దిగామని సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈదీక్షా శిబిరాన్ని పలు ట్రేడ్ యూనియన్లు, రాజకీయ పార్టీల నాయకులు సందర్శించి మద్దతు ప్రకటించారు. ప్రభుత్వం, యాజమాన్యం తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు.నాలుగో రోజు దీక్షలో అధికారులు ఎం. సత్యనారాయణ, దీక్షి త్, సుధీర్, రఘురాం, బి. నరేష్, వేణుగోపాల్, డి. రమేష్ బాబు, హరిప్రసాద్, ఎస్. శ్రీనివాస్, రాజ్ కుమార్, తరుణ్ కుమార్, వినయ్ కుమార్ తదితరులు కూర్చున్నారు. పలువురు ఉన్నతాధికారులు వీరికి సంఘీభావం తెలిపారు.

# కిన్నెరసాని, కాచినపల్లి స్పోర్ట్స్ పాఠశాలలను జూనియర్ కళాశాలలుగా మార్చాలి

- ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 02:**



భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని కిన్నెరసాని (బాలుర), కాచినపల్లి (బాలికలు) ప్రభుత్వ గిరిజన సంక్షేమ మోడల్ స్పోర్ట్స్ పాఠశాలలను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం హైదరాబాద్ లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని కలిసి కోరారు. . ఈ పాఠశాలల్లో 10వ తరగతి తర్వాత ఇంటర్మీడియట్ లేకపోవడం వల్ల ప్రతిభావంతులైన గిరిజన విద్యార్థులు చదువుతో పాటు క్రీడా శిక్షణను మధ్యలోనే వదిలేయాల్సి వస్తోందని, ఇప్పటికే ఇక్కడ అన్ని రకాల క్రీడా మౌలిక సదుపాయాలు, అనుభవజ్ఞులైన కోచ్‌లు అందుబాటులో ఉన్నందున, ప్రస్తుత విద్యా సంవత్సరంలోనే వీటిని జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేస్తూ త్వరితగతిన ఉత్తర్వులు జారీ చేయాలని ముఖ్యమంత్రిని కోరినట్లు ఆయన తెలిపారు.




# మణుగూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా పీరినాకి నవీన్

- మణుగూరు పట్టణ అధ్యక్షుడిగా కురం రవి

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 02:**





పినపాక నియోజకవర్గం మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పీరినాకి నవీన్ రెండవసారినియమితులయ్యారు. ఎన్నికల్లో ముందుండి పార్టీ గెలుపునకు కృషి చేస్తూ, స్థానిక ఎమ్మెల్యే, పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటున్న నవీన్ సేవలను గుర్తించి అధిష్ఠానం ఆయనకు మళ్లీ బాధ్యతలు అప్పగించింది. అలాగే మణుగూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కురం రవి నియమితులయ్యారు. ఈ సందర్భంగా గురువారం నూతన మండల, పట్టణ అధ్యక్షులు పీరినాకి నవీన్, కురం రవి మాట్లాడుతూ... తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన టీపీసీసీ అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్నలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ నియామకాల పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ వారికి అభినందనలు తెలిపారు.

రైతులకు ఒకేసారి రైతు భరోసా అందించాలి

# స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేయాలి

– రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 02:** స్వామినాథన్ కమిటీ సిఫార్సులను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం డిమాండ్ చేశారు. ఆయన గురువారం మణుగూరు మండలం రామానూజవరం గ్రామంలో ఎడారి రమేష్ అధ్యక్షతన నిర్వహించిన రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. రైతులకు విడుదల వారీగా కాకుండా రైతు భరోసా పథకాన్ని ఒకేసారి చెల్లించాలని కోరారు. ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో, పంటలు కొనుగోలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, దీనివల్ల దళారులు తక్కువ ధరకే కొనుగోలు చేసి రైతులను నష్టపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో విత్తనాలు, ఎరువులు అందించాలని, పెంచిన యూరియా ధరలను తగ్గించాలని, రైతు బీమాను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. తొలుత ఇటీవల మరణించిన సిపిఐ రాష్ట్ర నాయకులు అయోధ్య చారి, పార్టీ నాయకులకు సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు, రేసు ఎల్లయ్య, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లరెడ్డి, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీ కుమారి, పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, సిపిఐ మండల కార్యదర్శి జక్కుల రాజబాబు, సర్పంచులు బాడిస కల్పన, ఉషారాణి, నాయకులు ఎస్ కే సర్వర్, బాడిస సతీష్, నోముల రవి తదితరులు పాల్గొన్నారు.



# నర్సరీలను పరిశీలించిన ఎంపీడీవో శ్రీదేవి





**టేకులపల్లి, ప్రభాతవార్త:** టేకులపల్లి మండలంలోని పలు గ్రామపంచాయతీ నర్సరీలను పరిశీలించిన ఎంపీడీవో కొండపల్లి శ్రీదేవి తవుర్యతండా తలకలపూడి రాంపురం కొత్త తండా పి ప్రగళ్లపాడు పంచాయతీలను ఏర్పాటు చేసిన నర్సరీలను పరిశీలించి పలు సూచనలు చేశారు ఖాళీగా ఉన్న బ్యాగులో విత్తనాలు ప్రతి ఇంటికి 6 మొక్కలు పంపిణీ చేయాలని కార్యదర్శిలను ఆదేశించారు తావుర్య తండా ప్రధమిక ఉన్నత పాఠశాల అంగన్వాడి సెంటర్లను తనిఖీ చేసి పిల్లలకు మధ్యాహ్న భోజనం వసతులు ఏర్పాట్లపై అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఏపీఓ శ్రీనివాస్ సర్పంచులు శంకర్ రమేష్ బోడా బాలు నాయక్ కార్యదర్శులు దేవ్ సింగ్ నాగమణి శేఖర్ సతీష్ శోభన్ టి ఏ లు నరేందర్ రామచందర్ తదితరులు పాల్గొన్నారు.





## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## నూతన ఎస్సైని కలిసిన బిఆర్ఎస్ నాయకులు

**టేకులపల్లి, ప్రభాతవార్త:** టేకులపల్లి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా తిరుపతి చేపట్టడంతో వారిని మర్యాదపూర్వకంగా కలిసిన టేకులపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు ఈ కార్యక్రమంలో టేకులపల్లి సర్పంచ్, మండల ప్రధాన కార్యదర్శి బోడ బాలు నాయక్, వరప్రసాద్, మాజీ ఎంపిటీసీలు జాలాది అప్పారావు, భూక్య బాలకృష్ణ, సర్పంచులు నాక, రామ, జాటోత్ నరేష్, బోడ రమేష్, ముచ్చ జయరాజ్, మాలోత్ రాజేందర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో డీఈవో, ఆర్జెడి పర్యటన

**టేకులపల్లి, ప్రభాతవార్త:**





టేకులపల్లి మండలం జడ్పీహెచ్ఎస్ బోడు పాఠశాలను తిరిగి చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి ప్రాంతీయ సంయుక్త సంచాలకులు మదన్ మోహన్ సందర్శించి పాఠశాలలను పరిశీలించారు తరగతి గదులను సందర్శించి ఉపాధ్యాయుల బోధన విధానాన్ని పరిశీలించారు విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి అభ్యాస స్థాయిని తెలుసుకున్నారు బోధనలను మరింత ప్రతిభావంతంగా నిర్వహించేందుకు ఉపాధ్యాయులకు విలువైన సూచనలు సలహాలు చేశారు విద్యార్థులు చదువులో మరింత పురోగతిని సాధించాలని ఆకాంక్షి ంచిన డీఈఓ వాసంతి ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హరీశ్‌రావు అరెస్టు అప్రజాస్వామికం: బానోత్ హరిప్రియ నాయక్

**ఇల్లందు అర్బన్, జూలై 2, ప్రభాతవార్త:**



బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావును పోలీసులు అరెస్టు చేయడాన్ని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బానోత్ హరిప్రియ నాయక్ తీవ్రంగా ఖండించారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పుల భారం, విద్యాశాఖ అంశాలపై చర్చకు మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్ విసిరి, అనంతరం చర్చకు వచ్చిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులతో అడ్డుకోవడం సరైంది కాదన్నారు. విద్యాశాఖలో ఎలాంటి అక్రమాలు లేకపోతే, ప్రభుత్వ అప్పుల లెక్కలు సక్రమంగా ఉంటే చర్చకు రావడానికి భయం ఎందుకని ప్రశ్నించారు.ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులపై అక్రమ అరెస్టులు, పోలీసుల వినియోగం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. చర్చకు సిద్ధమని ప్రకటించిన హరీశ్‌రావును అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ పిరికితనానికి నిదర్శనమని ఆరోపించారు.ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతులను అణిచివేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తే బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని, ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని బానోత్ హరిప్రియ నాయక్ హెచ్చరించారు.

## ఎస్ బి ఐ 71 వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

**అశ్వాపురం,ప్రభాతవార్త,జులై 02:**



అశ్వాపురం మండల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపించి 71 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వ్యవస్థాపక దినోత్సవం వేడుకలను బ్రాంచ్ మేనేజర్ సందర్భంగా 71 నిండిన దోష మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సీనియర్ సిటిజన్,అశ్వాపురం ప్రస్తుత సర్పంచ్,గతంలో హెవీ వాటర్ ప్లాంట్ లో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి పదవీ విరమణ భావించి పెన్షన్ పొందుతున్న పెన్షన్ దారుడు బానోత్ సదర్ లాల్ చేత అశ్వాపురం బ్యాంక్ మేనేజర్ దోష మనోజ్ కుమార్ కేకు కట్ చేపించి వ్యవస్థాపక దినోత్సవ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ మా బ్యాంకు వచ్చే ఖాతాదారుల సేవ చేయటం నా అదృష్టంగా భావిస్తాను ప్రతిరోజు వందలాది మంది వస్తుంటారని ఏవైనా సమస్యలు ఉంటే నన్ను సంప్రదించవచ్చని తెలియజేశారు.సర్పంచ్ బానోత్ సదర్ లాల్ మాట్లాడుతూ పదవి విరమణ సేవకు ముగింపు కాదని,కొత్త అధ్యాయానికి అందమైన ఆరంభమని,నా జీవితంలో సుమారు 38 సంవత్సరములు ఉద్యోగం చేశానని 70 ఏళ్లు దాటిన తర్వాత అశ్వాపురం గ్రామ ప్రజల చేసే భాగ్యం కలిగిందని అందుకు మా గ్రామ ప్రజలకు రుణపడి ఉంటానని తెలియజేశారు. నేను కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన సంస్థ భారజల కర్మాగారంలో పనిచేసినందున ప్రతి నెల పూర్తవకముందే కేంద్ర ప్రభుత్వము బ్యాంకులో పెన్షన్ జమ చేస్తుందని అందు మూలాన నెల నెలా ఈ బ్యాంకు నందు పెన్షన్ తీసుకుంటానని తెలియ చేశారుఈ కార్యక్రమంలో పెన్షన్ దారులు,భారజల కర్మగార మాజీ అధికారి డిప్యూటీ జనరల్ మేనేజర్ మురళీకృష్ణ,ఫీల్డ్ ఆఫీసర్ సాయి తేజ,ఫరీదీ బాబా తదితరులు పాల్గొన్నారు

## సీఎంను కలిసిన గిరిజన ఎమ్మెల్యేల బృందం

**ఇల్లందు, జులై 2, ప్రభాతవార్త:**

ఏజెన్సీ ప్రాంతంలోని శాసనసభ నియోజకవర్గాలకు అదనంగా 2 వేల ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని ఆదివాసీ, గిరిజన ప్రాంత ఎమ్మెల్యేల బృందం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని కోరింది. పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క నేతృత్వంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా పోడు భూములకు పట్టాలు మంజూరు చేయడం, ఇందిర గిరి జల వికాసం పథకాన్ని అమలు చేయడం, ఐటీడీఏలను మరింత బలోపేతం చేయడం, గిరిజన ఆశ్రమ పాఠశాలలను ఇంటర్ వరకు అప్‌గ్రేడ్ చేయాలని కోరారు.ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెద్మ బొజ్జుతో పాటు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహమ్మద్ అజారుద్దీన్ పాల్గొన్నారు.



## బాసాని నాగేశ్వరరావును పరామర్శించిన టీడీపీ నేతలు

**ఇల్లందు అర్బన్, జులై 2, ప్రభాతవార్త:** ఇల్లందు మండలం సత్యనారాయణపురం గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ నాయకుడు బాసాని నాగేశ్వరరావు ఇటీవల ముదిగొండ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఖమ్మంలోని మమత ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు గురువారం ఆస్పత్రికి వెళ్లి ఆయనను, కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఏన్కూరు మాజీ ఎంపీపీ అరెం వరలక్ష్మి ్మ, జిల్లా టీడీపీ నాయకుడు అరెం రామయ్య, టీడీపీ ఇల్లందు మండల అధ్యక్షుడు పుట్టా ఉపేందర్ యాదవ్, నాయకుడు గుళ్ల మొగిలి ఆస్పత్రిలో బాసాని నాగేశ్వరరావుతో పాటు ఆయన భార్య, కుమారులు బాసాని నవీన్, బాసాని సాయిని కలిసి ధైర్యం చెప్పారు.అనంతరం మమత ఆస్పత్రి వైద్యులతో మాట్లాడి నాగేశ్వరరావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, ప్రమాదం నుంచి బయటపడ్డారని వైద్యులు తెలిపినట్లు నాయకులు చెప్పారు.బాసాని నాగేశ్వరరావుకు మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునేలా చూడాలని వైద్యులను కోరిన టీడీపీ నాయకులు, ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యం నూరిపోశారు.



## లబ్ధిదారులకు రేషన్‌కార్డులు పంపిణీ

*అశ్వారావుపేట రూరల్, జూలై 2 (ప్రభాతవార్త):*

మున్సిపాలిటీ పరిధిలోని లబ్ధిదారులకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదేశాల మేరకు అర్హులైన వారికి గురువారం రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు



పాల్గొని లబ్ధిదారులకు రేషన్ కార్డులను అందజేసి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఎంతో మంది అర్హులు రేషన్ కార్డులకు దూరంగా ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గత రెండున్నర సంవత్సరాల కాలంలో అర్హులైన ప్రతి లబ్ధి దారునికి రేషన్ కార్డులు అందించే దిశగా చర్యలు చేపట్టి పెద్దఎత్తున కార్డులు మంజూరు చేసి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ నాయకుడు జూపల్లి ప్రమోద్, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు నండ్రు రమేష్, అల్లాడి వెంకట రామారావు, కౌన్సిలర్లు మిండ హరిబాబు, తిరుమలశెట్టి వెంకన్నబాబు, నార్లపాటి దివాకర్, షేక్ సైదు బాజీ, జినుగు రవి తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెగుట్టలో తాటి సత్యం సంతాప సభ

*దమ్మపేట, జూలై 2 (ప్రభాతవార్త):*

మండలంలోని గొర్రెగుట్ట గ్రామంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కమిటీ సభ్యులు కామ్రేడ్ తాటి సత్యం సంతాప సభ గురువారం నిర్వహి ంచారు. అప్పారావు అధ్యక్షతన సభలో సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము మాట్లాడుతూ కామ్రేడ్ సత్యం



అన్న గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మరణించటం చాలా బాధాకరమన్నారు. సత్యమన్న మరణం పార్టీకి ఈ ప్రాంత ఉద్యమానికి తీరనిలోటని ఆయన 2004 నుండి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ గ్రామ కమిటీ కార్యదర్శిగా దమ్మపేట మండల కమిటీ సభ్యుడుగా ఉంటూ ఈ ప్రాంత ఉద్యమాలకు నాయకత్వం వహించిన నాయకుడని సొంత ప్రయోజనం కంటే పార్టీ ప్రయోజనమే ముఖ్యం మంటూ నీతి నిజాయితీగా పార్టీ సిద్ధాంతాలకు రాజకీయాలకు కట్టుబడి పనిచేసిన నాయకుడని అన్నారు. పోడు భూముల పోరాటంలో ఆ గ్రామ ప్రజలను ముందుండి నాయకత్వం వహించాడని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కరసం ముత్యాలరావు, బండి ఆదినారాయణ, కుంజా కాంతారావు, కాక రమేష్, చావ ముత్యాలరావు, సోయం లక్ష్మయ్య, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## హరీష్‌రావు అక్రమ అరెస్టును ఖండించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా

*అశ్వారావుపేట రూరల్, జూలై 2 (ప్రభాతవార్త):*

రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను, గురుకుల పాఠశాలల టెండర్లలో అవినీతిని ఎండగట్టేందుకు సిద్ధమైన మాజీ మంత్రి హరీశ్‌రావు, ఇతర బీఆరఎస్ ముఖ్యనేతలను పోలీసులు అడ్డుకుని అక్రమంగా అరెస్టు చేయడాన్ని అశ్వారావుపేట నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. గురువారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ మంత్రులు విసిరిన బహిరంగ చర్చ సవాలును స్వీకరించి, ఆధారాలతో సహా గన్‌పార్క్‌కు బయలుదేరిన నేతలను మార్గమధ్యలోనే అదుపులోకి తీసుకోవడం ప్రభుత్వం యొక్క పిరికితనానికి, అప్రజాస్వామిక ధోరణికి



నిదర్శనమని ఆయన విమర్శించారు. ప్రభుత్వం ఎదుర్కొంటున్న విమర్శలకు సమాధానం చెప్పలేక, పోలీసు బలగాలను అడ్డుపెట్టుకుని ప్రతిపక్షాల గొంతు నొక్కాలని ప్రయత్నించడం దుర్మార్గమని మెచ్చా ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అవినీతిని కప్పిపుచ్చుకోవాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు ఫలించవని ఆయన హెచ్చరించారు. అక్రమంగా అరెస్టు చేసిన హరీశ్‌రావుతో పాటు పార్టీ నేతలను తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## ఆదివాసీల ప్రగతికి అదనపు తోడ్పాటు అందించండి

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించిన గిరిజన ఎమ్మెల్యేలు**

*అశ్వారావుపేట రూరల్, జూలై 2 (ప్రభాతవార్త):*

రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల సమగ్రాభివృద్ధి, గిరిజన సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర సచివాలయం వేదికగా ఒక కీలక సమావేశం జరిగింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క నేతృత్వంలో ఆదివాసీ, గిరిజన శాసనసభ్యుల బృందం గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా ఏజెన్సీ ప్రాంతాల్లోని పెండింగ్ సమస్యలు, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్యమంత్రికి ఎమ్మెల్యేలు ఒక సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ క్రమంలో ప్రతి ఏజెన్సీ నియోజకవర్గంలో 2వేల ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని, పోడు భూములకు పట్టాలు, ఆశ్రమ పాఠశాలల అప్‌గ్రేడేషన్ చేయాలని, ఐటిడిఎలను బలోపేతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు జారె ఆదినారాయణ, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకటరావు, బొజ్జు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి సీతక్కను కలిసిన ఎమ్మెల్యే జారె

**ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ విద్యబలోపేతమే లక్ష్యం**

*అశ్వారావుపేట అర్బన్, జూలై 2 (ప్రభాతవార్త):*

రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, స్త్రీ,శిశు సంక్షేమ శాఖామాత్యులు సీతక్కను అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హైదరాబాద్‌లో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ విద్య బలోపేతం, ఖాళీల భర్తీపై మంత్రితో వారు సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1803 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఖాళీగా ఉన్న వ్యాయామ ఉపాధ్యాయుల (పిఇటి) పోస్టుల భర్తీకి తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును, శారీరక దృఢత్వాన్ని దృష్టిలో ఉంచుకొని పాఠశాలల్లో క్రీడలను ప్రోత్స హించేందుకు ఈ ఖాళీలను తక్షణమే భర్తీ చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఈ వినతిపై మంత్రి సీతక్క సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థుల అభ్యున్నతికి, వికాసానికి మన ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేస్తూ సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ విద్య, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యా, కార్యదర్శులు, సంఘ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.






## హరీష్ రావు అక్రమ అరెస్టును ఖండించిన మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా,తాటి

*దమ్మపేట రూరల్ జూలై 2 (ప్రభాతవార్త) :*

మాజీ మంత్రి హరీష్ రావు, బిఆర్ఎస్ ముఖ్య నాయకులను అరెస్టు చేయడాన్ని అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ మంత్రులు విసిరిన సవాలుకు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను, గురుకుల పాఠశాలల టెండర్లలో అవినీతిని ఎండగట్టేందుకు సిద్ధమైన మాజీ మంత్రి హరీష్ రావును బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులను పోలీసు బలగాలను అడ్డుపెట్టుకుని ప్రతిపక్షం గొంతు నొక్కడానికి ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. హరీష్ రావు తో పాటు అరెస్టయిన నేతలను తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా క్షేత్రంలో ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉండాలని ఇలాంటి అణచివేత చర్యలు మానుకోకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని స్పష్టం చేశారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

*దమ్మపేట రూరల్ జూలై 2 (ప్రభాతవార్త) :*

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు అన్నారు. గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆరోగ్యం, పారిశుద్ధం, పోషకాహారం పై విలేజ్ హెల్త్, శానిటేషన్,



న్యూట్రిషన్ కమిటీ ఉప సర్పంచ్ అధ్యక్షతన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆశా కార్యకర్తలు మాట్లాడుతూ తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని, పుట్టిన ఆరు నెలల వరకు తల్లిపాలు తప్పనిసరిగా బిడ్డకు పట్టాలన్నారు. ఆరు నెలల తర్వాత పోషకాహారం అలవాటు చేయాలన్నారు. బిడ్డకు పాలు ఇచ్చే సమయంలో తల్లి పోషక విలువలు ఉండే ఆహారం తీసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో పరిశుభ్రత చాలా ముఖ్యమని నీరు నిల్వ ఉండకుండా దోమల నివారణకు పరిసరాలను ఎప్పటికప్పుడు క్రిమి సంహారక మందులతో శుభ్రం చేయాలని దీని ద్వారా సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందవని ఉప సర్పంచ్ శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బండి అనంత కుమార్, పగడాల రాంబాబు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, రూపా రాంబాబు, పసుమర్తి కుసుమా, ఏఎన్ఎంలు, అంగన్వాడీలు, బాలింతలు, గర్భిణీలు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలను కలిసిననాయకులు

*దమ్మపేట, జూలై 2 (ప్రభాతవార్త):*

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును గురువారం అశ్వారావుపేట, సత్తుపల్లి నియోజకవర్గాల కాంగ్రెస్ నాయకులు పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు. దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో తుమ్మల నివాశంలో సత్తుపల్లి అశ్వారావుపేట నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు తుమ్మల అభిమానులు కలిసి పలు అంశాలపై మాట్లాడారు. దమ్మపేట మండల పరిధిలోని ముష్టిబండ గ్రామ సర్పంచ్ సిద్దిన రాధాకుమారి ఆ గ్రామంలో ఉన్న సమస్యను మంత్రి తుమ్మల దృష్టికి తీసుకు రాగా సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని మంత్రి తుమ్మల హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# ఆయిల్‌పామ్ సాగు వైపు రైతులు దృష్టి సారించాలి

**ఇతర పంటల కంటే రైతులకు పామాయిలు పంట ఆదాయం ఎక్కువ.**

**చిన్న..సన్నకారు రైతులకు అన్ని విధాలా అండగా ప్రభుత్వం.**

**ఏన్కూరు మండలంలో అయిల్ పామ్ తోటలను సందర్శించి..**

**సాగు ప్రక్రియ విధానం పరిశీలన.**

**ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

*ఏన్కూరు,జులై 02, ప్రభాత వార్త :*

వ్యవసాయంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులు అధిక ఆదాయం అందించే ప్రత్యామ్నాయ పం టల సాగుపై దృష్టి సారించాలని..ఆయిల్‌పామ్ సాగు రైతులకు దీర్ఘకాలికంగా లాభదాయకమైన పంటగా నిలుస్తుం దని ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్ అన్నారు.ఏన్కూరు మండలంలో పర్యటించిన జిల్లా జిల్లా కలెక్టర్ దివాక ర..గార్లఒడ్డు గ్రామానికి చెందిన రైతు కట్ట హరినాథ్‌బాబు సాగు చేస్తున్న..ఆయిల్ పామ్ తోటను సందర్శించారు. వ్యవసాయ క్షేత్రంలో దివాకర తిరుగుతూ..ఆయిల్‌పామ్ మొక్కల పెరుగుదల..బిందు సేద్యం(డ్రిప్ ఇరిగేషన్)..అం తర పంటల సాగు..మొక్కల సంరక్షణ..ఎరువుల వినియోగం..నీటి నిర్వహణ తదితర అంశాలను క్షేత్రస్థాయిలో ప రిశీలించారు.రైతుతో మాట్లాడిన జిల్లా కలెక్టర్ దివాకర..పంట సాగు విధానం..పెట్టుబడి వ్యయం..ప్రభుత్వ సబ్సి డీలు..దిగుబడి..మార్కెటింగ్..రైతులకు లభిస్తున్న ధరలు..అంతర పంటల ద్వారా వస్తున్న అదనపు ఆదాయం వం టి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఆయిల్‌పామ్ సాగు చేస్తున్న రైతుల అనుభవాలు ఇతర రైతులకు ఆదర్శం గా నిలుస్తాయని ఆయన ప్రశంసించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్ మాట్లాడుతూ..ప్రత్యామ్నా య పంటల సాగులో భాగంగా..ప్రభుత్వం ఆయిల్ ఫామ్ కొరకు పెద్ద ఎత్తున రాయితీలు కల్పిస్తుందని ఆయన తె లిపారు.ఆయిల్‌పామ్ పంటకు ప్రారంభ దశలో ప్రభుత్వం మొక్కలు..డ్రిప్ సబ్సిడీ రూపంలో సహకారం అందిస్తోం దని..పంట దిగుబడి వచ్చిన తర్వాత రైతులకు స్థిరమైన దీర్ఘకాలిక ఆదాయం లభిస్తుందని ఆయన తెలిపారు.ఇత ర సంప్రదాయ పంటలతో పోలిస్తే సాగు ఖర్చులు తక్కువగా ఉండటంతో పాటు లాభాలు అధికంగా ఉంటాయని ఆ యన తెలిపారు.రైతులు సంప్రదాయ పంటలను సాగు చేయకుండా..తక్కువ పెట్టుబడితో..ఎక్కువ లాభాలు వచ్చే పంటలను వేయాలని ఆయన అన్నారు.ఆయిల్ ఫామ్ సాగు రైతులకు దీర్ఘకాలికంగా మంచి ఆదాయాన్ని అంది స్తుందని ఆయన పేర్కొన్నారు.ఆయిల్‌పామ్ పంటపై ఆకాల వర్షాలు..రాళ్ల వానలు..చీడపీడల ప్రభావం తక్కువగా ఉంటుందని..కోతులు..అడవి పందుల వంటి జంతువుల వల్ల కూడా పెద్దగా నష్టం ఉండదని ఆయన వివరించారు. మందుల వినియోగం..నిర్వహణ వ్యయం కూడా ఇతర పంటలతో పోలిస్తే తక్కువగా ఉంటుందని ఆయన పేర్కొ న్నారు.మూడు సంవత్సరాల క్రితం ఆయిల్‌పామ్ సాగు ప్రారంభించిన రైతులకు ప్రస్తుతం దిగుబడి ప్రారంభమైంద ని..వారి విజయాన్ని చూసి ఇతర రైతులు కూడా ఈ పంట సాగు వైపు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చా రు.వరి..పత్తి..మొక్కజొన్న వంటి సంప్రదాయ పంటలకు ప్రత్యామ్నాయంగా ఆయిల్‌పామ్ సాగు చేపడితే రైతుల కు స్థిరమైన ఆదాయ వనరు ఏర్పడుతుందని ఆయన తెలిపారు.నాలుగోవ సంవత్సరం నుంచి ప్రతి ఎకరానికి అ ధిక ఆదాయం పొందే అవకాశం ఉందని ఆయన తెలిపారు.తొలి నాలుగేళ్లలో అంతర పంటలు సాగు చేసుకుని అ దనపు ఆదాయం కూడా పొందవచ్చని ఆయన సూచించారు.తెలంగాణ రాష్ట్రం ఆయిల్‌పామ్ సాగు విస్తరణలో దే శంలోనే అగ్రస్థానంలో నిలుస్తోందని..రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నాణ్యమైన మొక్కలను తక్కువ ధరకు అందజే స్తోందని ఆయన తెలిపారు.ఉద్యానవన..వ్యవసాయ శాఖ అధికారుల సూచనలను పాటిస్తూ ఆయిల్ పామ్ సాగు ను మరింత విస్తరించాలని రైతులకు ఆయన సూచించారు.ఈ ఏడాది సూపర్ ఎల్‌నినో ప్రభావంతో సాధారణం కం టే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలని ఆయ న సూచించారు.తక్కువ నీటితో అధిక ఆదాయం అందించే పంటల వైపు రైతులు మొగ్గు చూపాలని ఆయన కోరా రు.జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణం క్రమంగా పెరుగుతోందని..కొణిజెర్ల మండలంలో ఏర్పాటు చేసిన కొత్త ఆయి ల్‌పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీతో రైతులకు మార్కెటింగ్ సౌకర్యాలు మరింత మెరుగుపడ్డాయని ఆయన తెలిపారు.ప్ర స్తుతం టన్ను ధర సుమారు రూ.23 వేల రూపాయలు వరకు ఉండటంతో రైతులకు మంచి ఆదాయం లభించే అవ కాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు.చిన్న..సన్నకారు రైతులు..మహిళా రైతులు ఆయిల్‌పామ్ సాగు చేపట్టేం దుకు జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని ఆయన తెలిపారు.మొక్కలు నాటడం..డ్రిప్ ఏర్పాటు.. సాంకేతిక సూచనలు..ప్రభుత్వ పథకాల అమలు వంటి అన్ని అంశాల్లో వ్యవసాయ..ఉద్యానవన శాఖల ద్వారా అ వసరమైన సహాయం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఉద్యాన శాఖ అధికారి వేణు..రైతులకు కల్పిస్తున్న రాయితీ వివరాలను..అలాగే అంతర పంటగా కోకో..వక్క.. కూరగాయలు ద్వారా వస్తున్న అదనపు ఆదాయం గురిం చి వివరించారు.రైతులకు ఆయిల్ ఫామ్ సాగు వైపు మళ్లించాలని ఉద్యాన శాఖ అధికారి ఆకుల వేణును జిల్లాకలె క్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ,వ్యవసాయ శాఖ అధికారులు,సంబంధిత సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.



# నూతన ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్

*వైరా టౌన్ జూలై 2 (ప్రభాతవార్త)*

వైరా మండలంలో జిల్లా కలెక్టర్ దివాకర పర్యటించారు. వైరా లో నూతనంగా నిర్మాణం చేపట్టిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవన నిర్మాణ పనులను కలెక్టర్ దివాకర పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 200 కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భవన నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని కోరారు. అనంతరం మున్సిపాలిటీలోని రెండో వార్డులో సర్ కార్యక్రమం నిర్వహణపై బీఎల్ఓలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సురేష్, మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రావు, ఎంఈఓ చావా శ్రీనివాసరావు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఈసం రాజమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన టి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వీరు నాయక్

*కామేపల్లి, జులై 2 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం నెమలిపురి గ్రామం లో ఇటీవల మృతి చెందిన ఈసం రాజమ్మ చిత్రపటానికి టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బి.వీరు నాయక్ నివాళుల ర్పించారు.గురువారం నిర్వహించిన రాజమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వీరు నాయక్ నివాళులర్పించడం జరి గింది.మృతురాలి కుమార్తె గార్ల ఆశ్రమ పాఠశాల పిడి ఈసం పద్మ,వారి కుటుంబ సభ్యులను వీరు నాయక్ పరామర్శించి మనోధైర్యం కల్పించారు.రాజమ్మ మృతి పట్ల సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శివ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్,జిల్లా నాయకులు భోజ్య నాయక్,చిన్న,శివ నాయక్, శ్రీను, నాయకులు మోకాళ్ళ రామచంద్రు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.








# అధికారులు మాకు న్యాయం చేయండి

**బాధిత స్వరూప ప్రమోద్ దంపతుల వినతి**

*కారేపల్లి,జూలై 2 ప్రభాతవార్త*

మా స్వాధీనంలో ఉన్న భూమిని సాగు చేసుకుంటూ ఇటీవల పత్తి గింజలు వేసిన క్రమంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి చేను దున్ని నష్టం చేకూర్చారని తమకు న్యాయం చేయాలని బాధిత కుటుంబం స్వరూప ప్రమోద్ అధికారులను వేడుకున్నారు. సింగరేణి మండలం బస్వాపురం గ్రామానికి చెందిన ఈసం స్వరూప ప్రమోద్ దంపతులు గురువారం వారి ఇంటి వద్ద మాట్లాడుతూ..ఈసాల పాపమ్మ (తండ్రి



చుక్కయ్య) లు తనకు ఆరు సంవత్సరాల ప్రారంభంలోనే ఆమెకు పిల్లలు లేనందున తనను (స్వరూప) దత్తత తీసుకున్నారన్నారు.పాపమ్మ అనారోగ్య కారణాలతో 2023 వ సంవత్సరం చనిపోయినట్లు తెలిపారు. ఆమెకు సంబంధించిన 548/162/1 సర్వే నెంబర్ లో 3.36 కుంటలకు సంబంధించి భూమి పట్టాదారు పాసు పుస్తకం కలదన్నారు.ఆ భూమికి సంబంధించి కొన్ని సంవత్సరాలుగా మేమే సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామన్నారు.గత నెల జూన్ 28వ తేదీన అర్ధరాత్రి మేము సాగు చేసిన భూమిని గుర్తుతెలియని వ్యక్తులు ట్రాక్టర్ తో దున్ని పంటనష్టపరిచినట్టు తెలిపారు.ఈ విషయమై 29వ తేదీన పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా చేను వద్దకు వచ్చి పోలీసులు విచారణ చేపట్టారన్నారు.ఈ ఘటనకు బాద్యులైన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ విషయమై కారేపల్లి ఎస్సై బైరు గోపిని వివరణ కోరగా దీనికి సంబంధించి అందిన ఫిర్యాదుల మేరకు విచారణ చేపట్టి, బాధ్యులపై కేసు నమోదు చేస్తామని తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మల్లి బాబు యాదవ్

*కామేపల్లి, జులై 2 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామానికి చెందిన బండి వీరబాబు నాగమణి ల కుమారుడు నవీన్ పురందరేశ్వరి వైరా గ్రామానికి చెందిన వేముల సీతారాము లు కనకదుర్గ ల కూతురు వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ గురువారం పాల్గొని నూతన వధూవరులను ఆ శీర్వదించారు.ఈ సందర్భంగా అక్కడికి చేరిన బంధుమిత్రులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల గురించి ప్రస్తావించగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు అవుతాయని, ఇది ఒక నిరంతర ప్రక్రియ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బండి వీరబాబు,నాగమణి, బండి నాగేంద్రబాబు,బండి ఎల్లయ్య,శీలం పుల్లయ్య, జన్నారపు లింగయ్య,బండి ఉపేందర్, బండి నాగరాజు,బండి సాయి, తిరుమల కొండ బాబు,బంధు వులు తదితరులు పాల్గొన్నారు.





# ఉధృతంగా సింగరేణి అధికారుల రిలే నిరాహార దీక్షలు...

**- దీక్షా శిబిరానికి విచ్చేసి సంఘీభావం తెలిపిన సేవా ప్రెసిడెంట్ చింతల లక్ష్మి శ్రీనివాస్....**

సత్తుపల్లి జులై 2 ప్రభాతవార్త:



కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సీఎంఓఏఐ) సింగరేణి శాఖ పిలుపులో భాగంగా సత్తుపల్లి ఏరియాలో సింగరేణి అధికారులు చేపట్టిన శాంతియుత రిలే నిరాహార దీక్షలు గురు వారంతో విజయవంతంగా 4వ రోజుకు చేరుకున్నాయి. సత్తుపల్లి జీఎం కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన దీక్షా శిబిరం వద్ద అధికారుల నిరసనలు, నినాదాలతో వాతావరణం మిన్నంటింది. 4వ రోజు దీక్షలో సత్తుపల్లి ఓపెన్ కాస్ట్ (జేవిఆర్ఓసి, కిష్టారం ఓసిపి) మైన్స్ సివిల్, పర్సనల్, సేఫ్టీ విభాగాలకు చెందిన పలువురు సీనియర్ అధికారులు నూతన బ్యాచ్‌గాదీక్షలోకూర్చున్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నప్పటికీ, శారీరక శ్రమను సైతం లెక్కచేయకుండా అధికారులు తమ హక్కుల సాధనకై దీక్షను కొనసాగిస్తున్నారు.

**- దీక్షకు కుటుంబ సభ్యుల మద్దతు....**

సేవా సంఘీభావం... తమ న్యాయమైన కోర్కెల పరిష్కరించాలని నాలుగో రోజు చేరుకున్న రిలే నిరాహార దీక్షా శిబిరానికి అత్యంత కీలకమైన సింగరేణి ఎంప్లాయీస్ వైఫ్స్ అసోసియేషన్ (సేవ ) ప్రెసిడెంట్ చింతల లక్ష్మి శ్రీనివాస్ అధ్యక్షతన అధికారుల ధర్మపత్నులు, కుటుంబ సభ్యులు అందరూ పెద్ద ఎత్తున దీక్షా స్థలికి తరలివచ్చి మద్దతు పలికారు. అధికారుల న్యాయమైన పోరాటానికి వారు తమ సంపూర్ణ సంఘీభావాన్ని, మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా సేవ ప్రతినిధులు మాట్లాడుతూ, సింగరేణి ప్రగతి చక్రం వెనుక అధికారుల అహర్నిశల శ్రమ దాగి ఉందనే విషయాన్ని యాజమాన్యం గుర్తించాలని, వారిని ఇలా రోడ్డుపై కూర్చోబెట్టడం తగదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల కుటుంబాలు సైతం ఈ పోరాటంలో వెన్నంటి ఉంటాయని స్పష్టం చేశారు.

# సింగరేణి సెక్యూరిటీ శాఖకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వండి...

**- ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు..**

సత్తుపల్లి జూలై 2 ప్రభాతవార్త:



రాష్ట్రవ్యాప్తంగాఉన్నసింగరేణి సంస్థలో 11 ఏరియాలలో సెక్యూరిటీ శాఖకు ఉన్న ప్రత్యేక స్థానాన్ని 12వ ఏరియాగా నూతనంగా ఏర్పాటు చేసిన సత్తుపల్లి ఏరియాకు ఏర్పాటు చేయాలని ఏరియా ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ బి.కోటేశ్వరరావు కనీస వేతన మండలి చైర్మన్, సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వరంగ సంస్థలలో సెక్యూరిటీ విభాగము ప్రత్యేకతను కలిగి ఉండాలని, సెక్యూరిటీని గనుల నిర్వహణ శాఖలో విలీనం చేస్తే ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కరువవుతుందని అన్నారు. దరఖాస్తు స్వీకరించిన అనంతరం జనక్ ప్రసాద్ స్పందిస్తూ ఈ విషయంపై ఉన్నత అధికారులతో చర్చించి సెక్యూరిటీ వ్యవస్థకు ప్రత్యేక స్థానాన్ని కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సెక్యూరిటీ గార్డ్స్ కనకయ్య, కొండేటి షఠక్ బాబు, భూక్య బాలకిషన్, బ్రాంచ్ సెక్రటరీ మురళీకృష్ణ, బాలాజీ, యూనియన్ బ్రాంచ్ నాయకులు సుదర్శన్, నజీర్, హమీద్, పిట్ సెక్రటరీలు నగేష్, షణ్ముఖ చారి, కేదం కోటేశ్వరరావు, ఇక్బాల్, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో జేఏసీ ఆధ్వర్యంలో డిమాండ్స్ డే...

**- ఎస్ఓఎంకి వినతి పత్రాన్ని ఇచ్చిన జేఏసీ నాయకులు...**

సత్తుపల్లి జూలై 2 ప్రభాతవార్త :




సింగరేణిలో నాలుగు కోడ్ లనురద్దు చేయాలని 12వ వేతన సవరణ త్వరితగతిన ఏర్పాటు చేయాలని అన్ని ఏరియాల నందు డిమాండ్స్ డే గా వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగానే మా పై నాయకత్వం ఆదేశాల మేరకు జే వి ఆర్ ఓ సి నందు ఎస్ఓఎం బెజ్జంకి రాజేశ్వరావు కి జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో గురువారంమెమొరాండంఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో ఏఐటీయూసీ సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ దారా భీమయ్య, ఐ ఎన్ టి సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ బి కోటేశ్వరరావు, సిఐటియు బ్రాంచ్ కార్యదర్శి సంపత్ కుమార్ ,హెచ్ ఎం ఎస్ వైస్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, ఎఐటియుసి బ్రాంచ్ అసిస్టెంట్ కార్యదర్శి సూర్య ప్రకాష్ ,ఫిట్ కార్యదర్శి ఉపేంద్ర చారి, అజ్గర్ వర్కూటిశ్రీనివాస్, సీతారామరాజు, కార్తీక్, సిపిఐ జిల్లా కార్యవర్గ కార్యదర్శి దండు ఆదినారాయణ, జిల్లా ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ నిమ్మటూరి రామకృష్ణ, మండల కార్యదర్శి యోబు, నాగప్రకాష్ ,మురళి, షట్టర్ బాబు ,నసీం ఖాన్, బుగ్గ సుధాకర్, క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

# వేశ్యకాంతల చెరువు అభివృద్ధికి రెండున్నర కోట్లు..

**- పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే..**

సత్తుపల్లి జూలై 2 ప్రభాతవార్త:



సత్తుపల్లి పట్టణంలోని వేశ్యకాంతల చెరువు సుందరీ కరణ కోసం ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ప్రత్యేకచర్యలుతీసుకుంటున్నారు. దీనిలో భాగంగా చెరువు పునరుద్ధరణ పనుల కోసం రెండున్నర కోట్ల రూపాయలతో చెరుకు వివిధ రకాల పనులు చేసి సుందరీకారణ చేయనున్నట్లు అట్టి పనులను గురువారం



ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ప్రారంభించారు. ఇట్టి నిధులతో చెరువు వద్ద స్టోన్ పిచ్చింగు, చెరువుకి ఇరువైపులా స్టీల్ రైలింగ్, జంగిల్ క్లియరింగ్, కట్టమీద న డ వ డా ని కి మరమ్మత్తుల పనులు, బతుకమ్మ ఘాట్ నిర్మాణ పనులు తదితర వాటిని పునరుద్ధరించి చెరువు ను సుందరకారణ చేయి తలపెట్టినట్టు ఎమ్మెల్యే తెలిపారు. పట్టణంలోని జేవియర్ పార్క్ సమీపంలోని డబల్ బెడ్ రూమ్ కాలనీవాసులకు డ్రైనేజీ లేక నానాఅవస్థలుపడుతున్నారు. అట్టి కాలనీలో దాదాపు 45 లక్షల రూపాయలు అంచనా వ్యయంతో నిర్మించే డ్రైనేజీ పనులు కోసం ల్యాండ్ క్లియరెన్స్ కోసం ఆయా ప్రదేశాలను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లుఅధికారులతో పరిశీలించారు. డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసుల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించాలని ఎమ్మెల్యే, కమీషనర్ కే నరసింహా కు సూచించారు. వారి వెంట ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, తాసిల్దార్ పున్నం సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ కే నరసింహా, మున్సిపల్ ఏ ఈ సురేష్, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, మహమ్మద్ రెహనా కమల్ పాష, బొంతు సుమలత వేణు, కౌన్సిలర్స్ తోట సుజలా రాణి, హకీమ్, విరివాడ అపర్ణనాగభూషణం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదే చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, మహమ్మద్ కమల్ పాషా, పింగళి శామ్యూల్, అధికారులు అనధికారులు పాల్గొన్నారు.




# సాయి పూజిత ఎలెక్ట్రికల్ బైక్ సందర్శించిన మాజీ ఎమ్మెల్యే...

సత్తుపల్లి జూలై 2 ప్రభాతవార్త:




సత్తుపల్లి పట్టణంలో నూతనంగా సాయి పూజిత శ్రీనివాసరావు ప్రారంభించిన సాయి పూజిత ఎలెక్ట్రికల్ బైక్ షో రూమ్ ను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు మన సండ్ర వెంకట వీరయ్య గురువారం సందర్శించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణంలోని ఏం సూరి రోడ్ లోని సాయి ప్రియ ఆటోమొబైల్స్ అధినేత సమయవంతుల సత్యనారాయణ, సరోజిని దంపతుల కుమారుడు నిఖిల్ సాయి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్కొత్తూరుఉమామహేశ్వరరావు , సత్తుపల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి మల్లూరి అంకమరాజు, మాజీ కౌన్సిలర్ చాంద్ పాషా, సత్తుపల్లి బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కోశాధికారి వేదుళ్ల నాగు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ పురావస్తు శాఖతో అవగాహన ఒప్పందం....

**సత్తుపల్లి జూలై 2 ప్రభాతవార్త:** సత్తుపల్లి జలగం వెంగళరావు ప్రభుత్వ



డిగ్రీ కళాశాల తెలంగాణ పురావస్తు శాఖ మధ్య బుధవారం నాడు , చారిత్రక వారసత్వ పరిరక్షణ, పురావస్తు అవగాహన, వారసత్వ పరిశోధన, విద్యార్థుల అధ్యయన పర్యటనలు, శిక్షణ కార్యక్రమాల నిర్వహణ కోసం అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా కళాశాల విద్యార్థులకు తెలంగాణ చారిత్రక వారసత్వంపై అవగాహన పెంపొందించడంతో పాటు, పరిశోధన, ఫీల్డ్ స్టడీలు, సెమినార్లు, వర్క్‌షాప్‌లు వారసత్వ పరిరక్షణ కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశంకల్పించబడుతుంది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో చారిత్రక వారసత్వ పరిరక్షణ పట్ల బాధ్యత, ఆసక్తి పరిశోధనా దృక్పథం మరింత అభివృద్ధి చెందుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డా ఎన్ గోపి పేర్కొన్నారు.

# సర్ -2026 ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన సబ్‌కలెక్టర్

కల్లూరు, జులై 02, ప్రభాతవార్త:

కల్లూరు సబ్‌కలెక్టర్ అజయ్ యాదవ్ గురువారం కల్లూరు మండలంలోని చెన్నూరు గ్రామం పరిధిలోని పోలింగ్ స్టేషన్లు 70, 73 మరియు 74 లలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (సర్ -2026) కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పంపిణీ ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా మరియు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత బీఎల్‌వోలు, సూపర్వైజర్లకు పలు సూచనలు జారీ చేశారు. అలాగే ప్రతి అర్హ ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారం సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# మున్సిపాలిటీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి ..

### పనుల్లో నాణ్యత.. ప్రజలకు మెరుగైన సౌకర్యాలే లక్ష్యం

ప్రభాతవార్త, ఖమ్మం రూరల్ :

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పలు డివిజన్‌లో చేపడుతున్న అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డివిజన్‌లలో కొనసాగుతున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు తదితర పనుల పురోగతిని అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. పనుల నాణ్యతతో పాటు నిర్ణీత గడువులో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ అనిత వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ మాట్లాడుతూ, పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే మున్సిపాలిటీ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులను ప్రజలకు ఉపయోగపడే విధంగా వినియోగిస్తూ ప్రతి డివిజన్‌లో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. కౌన్సిలర్లు బుర్ర మహేష్, బానోత్ ప్రసాద్, బానోత్ దివ్య, కడవ నవీన్ మాట్లాడుతూ, పలు డివిజన్ల అభివృద్ధికి అవసరమైన ప్రతి పనిని ప్రాధాన్య క్రమంలో చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలను వెంటనే గుర్తించి సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరిస్తున్నామని చెప్పారు. ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడేలా పారదర్శకంగా అభివృద్ధి పనులు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం స్థానికులతో మాట్లాడిన ప్రజాప్రతినిధులు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, పారిశుద్ధం, రోడ్లు, వీధి దీపాలు తదితర అంశాలపై వచ్చిన వినతులను స్వీకరించి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సహకారంతో డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ మల్లంపల్లి మండల అధ్యక్షుడిగా చెరుకుపల్లి శ్రీకాంత్ రెడ్డి.

మల్లంపల్లి, ప్రభాతవార్త:

మల్లంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన చెరుకుపల్లి శ్రీకాంత్ రెడ్డి గురువారం ఎన్నికయ్యారు. ఈ మేరకు మంత్రి సీతక్క ఆదేశాల మేరకు డిసిసి అధ్యక్షుడు పైడాకుల అశోక్ శ్రీకాంత్ రెడ్డినీ నియమిస్తూ ,నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, అభిమానులు, గ్రామ ప్రజలు ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తూ, పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తూ ,ప్రజలతో సన్నిహితంగా మమేకమై వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండే వ్యక్తిగా గుర్తింపు పొందారు. గతంలో 2016 లో యూత్ కాంగ్రెస్ ములుగు మండల ప్రధాన కార్యదర్శిగా, 2019 లో మల్లంపల్లి ఉప సర్పంచ్ గా అలాగే యూత్ కాంగ్రెస్ ములుగు నియోజక వర్గ అధ్యక్షునిగా పని చేశారు. ఆయన సేవా దృక్పథం, నిజాయితీ, పార్టీ పట్ల అంకితభావాన్ని గుర్తించిన పార్టీ అధిష్ఠానం మండల అధ్యక్ష బాధ్యతలను అప్పగించింది. ఈ సందర్భంగా చెరుకుపల్లి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి, జిల్లా నాయకత్వానికి, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలందరినీ కలుపుకొని ముందుకు సాగుతు మండలంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తాననీ తెలిపారు.



## సకాలంలో లబ్ధిదారులు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాల పూర్తి

### గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న పోలంపల్లి సర్పంచ్

కారేపల్లి జూలై 2 ప్రభాతవార్త

గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు సకాలంలో ఇంటి నిర్మాణాలు పూర్తి చేశారని పోలంపల్లి గ్రామ సర్పంచ్ హేమలత బాలాజీ అన్నారు. మండల పరిధిలోని పోలంపల్లి గ్రామపంచాయతీ పోలంపల్లి తండాలో గుగులోత్ జగ్గయ్య నాయక్ ఇందిరమ్మ గృహ నిర్మాణము పూర్తిచేసుకుని గురువారం సర్పంచ్ హేమలత చే ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పంచాయితీలో అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా ప్రయత్నిస్తానన్నారు. ఇటీవల మంజూరైన 20 ఇళ్లలో ఇప్పటివరకు 18 గృహాలు పూర్తయి లబ్ధిదారులు గృహప్రవేశం చేసుకున్నారన్నారు. నిరుపేద కుటుంబాల జీవితాల్లో వెలుగు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు ఇందిరమ్మ రాజ్యం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని నిరుపేదలకు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేసి నిర్మాణం పూర్తి అయ్యే విధంగా కృషిచేసిన ఇందిరమ్మ కమిటీ సభ్యులకు అధికారులకు అనధికారులకు శుభాభినందనలు తెలిపారు. గృహాలు మంజూరు చేసిన స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ స్థానిక మండల అధికారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇందిరమ్మ కమిటీ సభ్యులకు జగ్గయ్య నాయక్ కృతజ్ఞతలు తెలిపినారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ధారావత్ బద్రునాయక్ ఉపసర్పంచ్ గుగులోత్ సర్వన్ నాయక్, వార్డు సభ్యులు రమేష్ సంపత్ లావణ్య ఇందిరమ్మ కమిటీ సభ్యులు కళ్యాణ్ ధోని నవీన్ లక్ష్మణ్ గుణశేఖర్ మహిళలు పాల్గొన్నారు .



## ఎర్రబోడు బోర్ మోటార్ కు మరమ్మతులు

### నీటి సమస్యను తీర్చిన సర్పంచ్, ఉప సర్పంచ్

కారేపల్లి జూలై 2 ప్రభాతవార్త

సింగరేణి మండలం ఎర్రబోడు గ్రామపంచాయతీ లోబోర్ మోటార్ కు సర్పంచ్ ఈసాల అలివేలు మంగ, ఉప సర్పంచ్ కడియాల రమాదేవిలు గురువారం మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో వాటర్ ట్యాంక్ వద్ద గల బోరు మోటర్ మూడు రోజుల క్రితం చెడిపోవడంతో గ్రామపంచాయతీ ప్రజలు నీటికి ఇబ్బంది పడుతున్నారని, నీటికి ఇబ్బంది పడకుండా ఉండడం కోసం బోర్ ను మరమ్మత్తు చేయించామన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ నాగేశ్వరరావు, కిసాన్ కేత్ మండల అధ్యక్షుడు కడియాల సుధాకర్, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






## ఉపాధి కూలీలకు విబిజి రాంజీ పథకం ఒక వరం

### మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ వెల్లడి

నేలకొండపల్లి, జూలై 2 ప్రభాతవార్త:

ఉపాధి కూలీలకు విబిజి రాంజీ పథకం ఒక వరమనినేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి లోని బిజెపి పార్టీ కార్యాలయం నందు భారతీయ జనతా పార్టీ



మండల కమిటీ సమావేశం బీజేపీ మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ విబిజి రాంజీ పథకం (వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్) గ్రామీణ ఉపాధి రంగాన్ని పూర్తిగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఒక కొత్త చట్ట బద్ధమైన పథకం అని అన్నారు.

ఈ వినూత్న పథకం ఈ ఏడాది జూలై 1 నుండి దేశ వ్యాప్తంగా అమలు లోకి వచ్చిందని అన్నారు. ఇది వరకు ఉన్న గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో ఈ కొత్త చట్టాన్ని తీసుకువచ్చారని అన్నారు. ఈ పథకానికి సంబంధించిన ముఖ్యమైన విశేషాలు 125 రోజుల ఉపాధి హామీ అని చెప్పారు. ఇంతకు ముందు ఉపాధి హామీ కింద ఏడాదికి 100 రోజుల పని లభించేదని కానీ ఈ కొత్త చట్టం ప్రకారం ప్రతి గ్రామీణ కుటుంబానికి ఒక ఆర్థిక సంవత్సరంలో కనీసం 125 రోజుల ఉపాధిని చట్టబద్ధంగా గ్యారెంటీ ఇస్తారని, కనీస వేతనం పెంపు ఉంటుందన్నారు.

ఈ పథకం కింద దేశంలో ఎక్కడా కూడా రోజువారీ కూలి రూ.300లు కంటే తక్కువ ఉండకూడదని ఆయన చెప్పారు. ఈ విషయాలను బిజెపి పార్టీ శ్రేణులు బూత్ స్థాయిలో ప్రజలకు వివరించి చెప్పే బాధ్యత మండల కమిటీ సభ్యులదేనని అన్నారు. ఈ సమావేశంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, మండల అధికార ప్రతినిధి సూరేపల్లి జ్ఞానరత్నం, నాయకులుసయ్యద్ మోహినూద్దీన్ కొండా హర్షవర్ధన్, కొదమగుండ్ల స్వామిదాస్, రావేళ్ల మురళి, కందరబోయిన గోపి, దేశబోయిన వేణుబాబు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేత కిషన్ రావు భౌతిక కాయం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు

నేలకొండపల్లి జూలై 2 ప్రభాతవార్త :

చెన్నారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు కమ్మదన కిషన్ రావు ఆకస్మిక మృతి సమాచారం తెలుసుకున్న వెంటనే ఉమ్మడి ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు గురువారం మృతుడు కమదన కిషన్ రావు భౌతిక కాయంను సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడు కిషన్ రావు కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలాపురం గ్రామ సర్పంచ్ కమదన ప్రవీణ్,చెన్నారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు చాగంటి మధుసూదనరావు, కిలారు వెంకన్న, కోదాటీ శ్రీనివాసరావు, అవుట మధు, నాగార్జున, తోళ్ళ నాగేశ్వ రావు, తోళ్ళ రాజ్ కుమార్, మండల సోషల్ మీడియా అధ్యక్షులు మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.



# ఇరిగేషన్ కొంపముంచిన కాంగ్రెస్ లీడరెవరు ?

**రాజకీయ ఒత్తిడితోనే ఎసిబికి చిక్కారా**

**ఈదుల చెర్వు విధ్వంస సూత్రధారులెవరు**

**పూడిక పేరుతో రూ.కోట్ల మట్టిని దోచుకున్నారా**

**నిబంధనలకు నిప్పెట్టి నడిచెర్వులో భారీ తవ్వకాలు**

**ఈ ఇంజనీర్లకు "సిల్ట్ రిమూవల్" రూల్స్ తెలుసునా**

**దొంతికుంట పనులకు మట్టి లీడ్ ఎక్కడిచ్చారు**

**దీనికోసం ఓ వాటర్‌బాడీని నాశనం చేస్తారా**

**రక్షించాల్సిన అధికారులే రాక్షసులయ్యారా**

**అశ్వారావుపేట/ప్రభాతవార్త**

అవినీతి ఉబిలో పూర్తిగా కూరుకుపోయిన అశ్వారావుపేట ఇరిగేషన్ సబ్‌డివిజన్ వ్యవహారంలో తవ్వేకొద్దీ ఆసక్తికర విషయాలు వెలుగు చూస్తున్నాయి. ఓ ప్రముఖ కాంగ్రెస్ లీడరే తమపై ఒత్తిడి తెచ్చిమరీ.., ఈదుల చెర్వులో అక్రమ మట్టి తవ్వకాల అపప్రదని తమ నెత్తిన పెట్టి భ్రష్టుపట్టించారంటూ ఓ సీనియర్ అధికారి ప్రభాతవార్త వద్ద గురువారం ఆవేదన వ్యక్తం చేశారు. నిజానికి పూడిక పేరుతో ఈవిధంగా చెర్వుమధ్యన ఇలా భారీ ఎత్తున శక్తివంతమైన మిషనరీలతో మట్టి తవ్వకాలు నేరమని తమకు తెలిసినా., గత్యంతరం లేని పరిస్థితిని తెచ్చిపెట్టారని నొచ్చుకున్నారు. వారి పార్టీ అనుచరులు కొందరి కోసం తమకు రెకమండ్ చేయడంతో అంగీకరించాల్సి వచ్చిందని., ఓ అగ్రజునికి సయితం విషయాన్ని చెప్పామన్నారు. చివరికి తమ ఉద్యోగులే ఇలా బలైపోతున్నారని, ఇప్పుడు కాపాడేదెవరని ఆందోళన వ్యక్తం చేయడం గమనార్హం.

**మీరు పాలుతాగే పసి పిల్లలు కాదుకదా**

రాజకీయపార్టీలన్నాక నాయకత్వాన్ని భుజాని కెత్తుకున్న వారికి., వారి కార్యకర్తలకు ఏదో ఓ పనిచేసి పెట్టక తప్పదు. అది వారి కనీస కర్త వ్యం కూడాను. ఏదో ఒక ప్రత్యేక సందర్భంలో



పరిమిత సమయంలో పరిమిత పరిమాణంలో ఇలా మట్టిని తోలుకుంటారని నాయకుడు చెప్పడం చట్టపరిధిలోనిది కాకున్నా., స్థానిక సర ర్దుబాట్లు ప్రతీ చోటా ఉంటాయి. అంతే గానీ చెర్వు లోపల గరిష్ఠంగా 20 అడుగుల లోతున అడ్డగో లుగా గోతులు పెట్టేసి మట్టిని ఇలా లక్షలాది రూపాయలకు అమ్మేసుకోమని కాదుకదా. లీడరనేవారు చెప్పినంత మాత్రాన ఇంజనీర్ల బుద్ధి ఎక్కడికి వెళ్ళింది. పాలుతాగే పసిపిల్లలు కాదు కదా. నిజానికి ఏప్రిల్ చివర్లో మండలం లోని అన్ని చిన్నాచితకా చెర్వులో "పూడిక తీత" పేరుతో తవ్వకాలు మొదలయ్యాయి. పూడికలో పోషక పదార్థాలుంటాయి కాబట్టి రైతులు దీన్ని ఒండ్రు మట్టిగా మాత్రమే తమ పొలాలకు తోలుకోవాలి. అందుకు భారీ మిషనరీలు పెట్టకూడదు. తెలంగాణా ఇరిగేషన్ ఏక్ట్ (1357ఫస్లీ) సెక్షన్ 39,48ల ప్రకారం ట్యాంక్‌బెడ్ లో పూడిక అనేది కేవలం 2 అడుగులకు మించి తవ్వి దాని భౌగోళిక స్వరూపాన్ని మార్చకూడదు. అలానే సెక్షన్ 42,43 ద్వారా చెర్వుమధ్యలో క్వారీలు.. మైనింగ్,లతో భారీ గోతులు పెట్టి మట్టి అమ్మకాలవంటివి చేయకూడదు. సెక్షన్ 47,50 ల్లో చెప్పిందేమంటే ఒకవేళ ఎవరైనా ఇలాంటి దురాగతాలకు పాల్పడితే., సంబంధిత ఇంజ నీరింగ్ విభాగం నిరంతర పర్యవేక్షణ చేస్తూ ఇలాంటి విధ్వంసకారకులను గుర్తించి వారిపై క్రిమినల్ చర్యలు చేపట్టాలనీ పై చట్టంలో చాలా స్పష్టంగా చెప్పారు. అలాంటిదీ., చెర్వుల్ని కాపాడాల్సిన ఇదే ఇంజనీర్లు దగ్గరుండి భారీ మిషనరీలను పెట్టించీ., క్వారీలు ఏర్పాటు చేసీ., పగలూ రాత్రీ రూ.లక్షల విలువైన మట్టిని తవ్వేసి అమ్మేసుకుంటుంటే మరి వీళ్ళమీద ఎలాంటి చర్యలు తీసుకోవాలి. మట్టిని దోచుకుంటున్నారనే విషయం ఎసిబి రైడ్స్‌తో ధృవపడింది. కాబట్టి ఇప్పుడు నేరుగా పత్రికల వారు వీళ్ళని నిందించడంలో దోషమేముంది. కాకపోతే ఇది ప్రైమాఫసీ మాత్రమే. ఆ ఎఈ నిజంగా దోషా లేక నిర్దోషా అనేది తేల్చాస్సింది న్యాయస్థానం. కానీ మట్టిని బేరం పెట్టారనే ఆరోపణలకు ఓ బాధితుని ఫిర్యాదు ఉంది కాబట్టి దోపిడీ అనే పదాన్ని వాడటంలో ఖచ్చితంగా ఔచిత్యం ఉంటుంది. ఇంతకీ చెప్పేదేమంటే., కాంగ్రెస్ లీడర్ చెప్పినంత మాత్రాన ఏదో కొద్ది పాటి పరిమాణంలో మాత్రమే అయి ఉండొచ్చు. అంత మాత్రన ఈదుల చెర్వు మొత్తాన్నీ సర్వ నాశనం చేయమని కాదుకదా. దాన్ని ఆపాల్సిందెవరు. ఇంజనీర్లా కాదా. కానీ ఇంతదారుణంగా తవ్వేశారంటే అధికారుల పర్య వేక్షణలోనే ఇదంతా జరిగిందనేది నిర్వివా దాంశం. ఐతే 20 అడుగులకు పైగా తవ్వేసిన చెర్వులోతట్టుని ఇప్పుడు సరిసమానంగా చేస్తారట. ఓపక్కన వర్షాలు మొదలైపో తున్నా యి. చెర్వు పూర్తిగా నిండిపోతే ఇక వీళ్ళవల్ల అయ్యేదేనా. ఈ ఒక్క అంశంమీద ప్రభాతవార్త నిరంతరం ప్రశ్నిస్తూనే ఉంటుంది. ఎప్పుడు లెవెల్ చేస్తారో అసలు చేస్తారో చేయరో గమనిద్దాం. ఇంకో ముఖ్య విషయం ఏమంటే., మట్టి అమ్మకాల అంశంలో ఎఈ శ్రీనివాస్ ఎసిబికి చిక్కారు. ఇది వేరే విషయం. ఆయన్ని అవినీతి నిరోధక అధికార్లు పట్టుకున్నంత మాత్రాన సమస్య తీరలేదు. ఇప్పుడే మొదలైంది. ఇక్కడ అందరం చూడాల్సింది ఏమంటే., చట్టానికి విరుద్ధంగా సాగునీటి చెర్వుల విధ్వంసం జరిగింది. ఇదికదా ఇప్పుడు జరగాల్సిన శాఖాపర విచారణ. మండలంలో ఎన్ని చెర్వుల్లో ఈ దారుణం జరిగింది., వాస్తవ పూడిక ఎంత., దాన్ని తోలుకుపోయిన రైతులెవరు., ఎంత లోతున గోతులు తవ్వారు., ఇంతా జరుగుతుంటే సంబంధిత ఇంజనీర్లేం చేస్తున్నారు ? అనే ప్రశ్నలమీద సమగ్ర విచారణ జరగాల్సి ఉన్నది. దీనిపై రేపటినుంచీ ఆసక్తికర విషయాలు వెల్లడించడం జరుగుతుంది.

# డేకాయిటి ముఠాను అరెస్టు చేసిన సత్తుపల్లి పోలీసులు

**12 మంది అరెస్టు ఇద్దరు పరారు**

**వారి వద్ద నుంచి 17 లక్షల 60, వేలు నగదు, మూడు కార్లు 16 సెల్ ఫోన్లు స్వాధీనం**

**ముఠాలో బెటాలియన్ ఆర్ఎస్ఐ ,కానిస్టేబుల్**

**సత్తుపల్లి జూలై 2 ప్రభాతవార్త**



డబ్బును ఈజీగా సంపాదించాలని ఇద్దరు పోలీసులతో కలిసి, నకిలీ పోలీసుల అవతారం ఎత్తి ఒక ముఠాగా ఏర్పడి కడప జిల్లా పొద్దుటూరు వాసిని మోసం చేసిన కేసులో సత్తుపల్లి పోలీసులకు డేకాయిటి ముఠా చిక్కింది. సత్తుపల్లి పోలీస్ స్టేషన్ లో గురువారం ఏసీపి వసుంధర యాదవ్ ఐపిఎస్, సీఐ తుమ్మలపల్లి శ్రీహరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కడప జిల్లా, పొద్దుటూరు గ్రామానికి చెందిన కుర్ర గంగాధర్ రెడ్డి ఫిర్యాదు మేరకు గత నెల 26వ తేదీన ఇట్టి ముఠాపై కేసు నమోదు అయింది. అప్పటినుంచి ముఠాపై నిఘ ఏర్పాటు చేయగా బుధవారం ఉదయం గంగారం సమీపంలో ఉన్నట్టు తెలియటంతో పోలీసులు వెళ్లి అట్టి ముఠాను అదుపులోకి తీసుకొని విచారించగా వివరాలు తెలిసాయి. లక్ష రూపాయలకే నాలుగు లక్షలు అంటే ఒకటికి నాలుగు రెట్లు ఇస్తామని నా దగ్గర రెండు కోట్ల రూపాయలు బ్లాక్ మనీ ఉందని, దాన్ని వైట్ మనీ గా మార్చుకోవాలని లేకపోతే ఇన్కమ్ టాక్స్ కట్టాల్సి వస్తుందని మోసపు మాటలు తో ఓ వ్యక్తి ఫోన్ ద్వారా రకరకాల పేర్లతో మాట్లాడి నమ్మించి ఎదుటి వారి దగ్గర డబ్బుని పొందటానికి ప్లాన్ చేసి వీరు చెప్పిన ప్రదేశానికి వచ్చి అట్టి డబ్బు నకిలీ కరెన్సీ రూపేనా నమ్మబలికిన వ్యక్తికి వీరిలోని ముఠాలో ఒక వ్యక్తి అందించి నమ్మిన వ్యక్తి నుంచి అసలు కరెన్సీ తీసుకొని లెక్క వేసే సమయంలో వీరిలో ఉన్న ముఠా లోని మండలంలోని గంగారం బెటాలియన్ కి చెందిన ఒక ఆర్ఎస్ఐ, ఒక కానిస్టేబుల్, తోపాటు కొందరు నకిలీ పోలీసు డ్రస్సులతో వెళ్లి బెదరగొట్టి అట్టి అసలు డబ్బుని దోచుకుని వెళ్ళటం జరుగుతుంది. ఇట్టి ముఠాలో గంగారం బెటాలియన్ కి చెందిన ఆర్.ఎస్.ఐ, బెరా కేశవరావు, కానిస్టేబుల్ ముల్ల గిరి వర్ధన్, కూడా ఈ ముఠాలో కొనసాగుతూ ఉండటం విశేషం. డెకాయిట్ ముఠాని 12 మందిని పట్టుకోగా మరో ఇద్దరూ పరారయ్యారు. వారి వద్ద నుంచి 17 లక్షల అరవై వేల రూపాయల నగదు, మూడు కార్లు, 16 సెల్ ఫోన్లు, పోలీస్ డ్రెస్ లు, హ్యాండ్ కప్స్, పోలీసులు స్వాధీనం చేసుకొని 12 మందిని రిమాండ్ కు తరలించగా మరో ఇద్దరు పరార్ లో ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీబీ వసుంధర యాదవ్ తెలిపారు. సమావేశంలో ఎస్సైలు వీరప్రసాద్, ప్రతాప్, సిబ్బంది ఉన్నారు.

# ఖమ్మం జిల్లాలో యూరియా కొరత లేదు

**జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య**

**రైతులకు అవసరమైన మేరకు సమృద్ధిగా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయి**

**యూరియా యాప్ ద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా బుకింగ్ చేసుకుని కొనుగోలు చేస్తున్న రైతులు**

**ఖమ్మం గాంధీ చౌక్ జూలై 2 ప్రభాత వార్త :**



వానాకాలం-2026 సీజన్‌కు సంబంధించి వ్యవసాయ శాఖ, తెలంగాణ ప్రభుత్వం ఖమ్మం జిల్లాకు మొత్తం 35,267 మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించిందని, జిల్లాలో రైతుల అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో ప్రైవేట్ డీలర్ల వద్ద 691.13 మెట్రిక్ టన్నులు (15,359 బస్తాలు), ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వద్ద 920.02 మెట్రిక్ టన్నులు (20,445 బస్తాలు), మార్క్ ఫెడ్ ఖమ్మం వద్ద 7,656.16 మెట్రిక్ టన్నులు (1,70,137 బస్తాలు), కంపెనీ గోదాముల్లో 991.51 మెట్రిక్ టన్నులు (22,034 బస్తాలు), కమీషనర్ రిజర్వ్ పూల్ (సీఆర్‌పీ)లో 6,898.05 మెట్రిక్ టన్నులు (1,53,290 బస్తాలు) నిల్వ ఉన్నాయని తెలిపారు. 2026 జూలై 2 నాటికి జిల్లాలో మొత్తం 17,156.88 మెట్రిక్ టన్నుల యూరియా (3,81,264 బస్తాలు) అందుబాటులో ఉందని పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు యూరియా యాప్ ద్వారా 56,926 మంది రైతులు 1,80,738 బస్తాలను బుక్ చేసుకొని, 1,60,316 బస్తాలను కొనుగోలు చేశారని తెలిపారు. యూరియా యాప్ ద్వారా రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియాను బుక్ చేసుకుని కొనుగోలు చేస్తున్నారని వివరించారు. రైతు సోదరులు ఎలాంటి అపోహలకు గురి కాకుండా అవసరమైన మేరకు మాత్రమే యూరియాను కొనుగోలు చేయాలని, జిల్లాలో రైతులకు అవసరమైన మేరకు యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. ప్రతి మండల పరిధిలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో యూరియా నిల్వలు అందుబాటులో ఉండేలా వ్యవసాయ శాఖ నిరంతరం చర్యలు తీసుకుంటోందని, రైతులు యూరియా లభ్యతపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన సామాజిక తనిఖీలు

**అన్నపురెడ్డిపల్లి, జులై 02,ప్రభాతవార్త**



ప్రభుత్వ పాఠశాలల్లో మూల్యాంకన ప్రక్రియను విద్యాశాఖ రాష్ట్ర సమగ్ర శిక్ష సామాజిక తనిఖీ బృందం అన్నపురెడ్డిపల్లి మండలంలో నిర్వహించింది. అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్)ను రాష్ట్ర సామాజిక తనిఖీ బృందం పరిశోధనాధికారి సంపత్ రావు. పరిశీలికురాలు పాయం లలిత గురువారం సందర్శించారు. మండలంలోని పాఠశాలల్లో విద్యా నాణ్యతల్లోని బోధనా పద్ధతులు. అభ్యసన స్థితులు. గ్రంథాలయం. ప్రయోగశాల సామాగ్రి సదుపాయాలు. మౌలిక వసతులు. ప్రభుత్వ పథకాల అమలు తీరులను పరిశీలించారు. పాఠశాలల్లో ప్రభుత్వం నిధులు వినియోగం పై విచారణ చేపట్టి. రికార్డులను తనిఖీ చేశారు. పాఠశాలల నిర్వహణ గురించి పాఠశాలల నిర్వహణ కమిటీ (ఎస్ఎంసి)సభ్యులు, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక గ్రామస్తులు నుండి సమాచారాన్ని సేకరించామని. పాఠశాలలో తనిఖీ నివేదికలను జాతీయ విద్యా పరిశోధన సమగ్ర శిక్షణ మండలి. రాష్ట్ర విద్యాశాఖకు అందజేస్తామని. సామాజిక తనిఖీ పరిశోధనాధికారి సంపత్ రావు తెలియజేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో విద్యాశాఖ మండలాధికారి ఉండేటి ఆనందకుమార్, ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగి కావేటి మోహన్రావు, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు శంకర్ మహదేవన్ ఉపాధ్యాయులు సునందరెడ్డి, శాంతకుమారి, రాజ్యలక్ష్మి ్మ, బాబురావు, వెంకటేశ్వర్లు, బాలు, వసంత, సుశీల, పద్మ, మోతిలాల్, జయరాం, ప్రసాద్, కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ శిరీష, డేటా ఎంట్రీ ఆపరేటర్ వెంకటరమణ, కార్యాలయ సిబ్బంది నాగేశ్వరరావు, ఖాసీం ,తొలిఅడుగు ఫౌండేషన్ సభ్యులు లాలయ్య, ఎస్ఎంసి సభ్యులు, తల్లిదండ్రులు తదితరులున్నారు.

## శ్రద్ధాంజలి ఘటించిన రేగా కాంతారావు

**అశ్వాపురం,ప్రభాతవార్త, జూలై 02:**

అశ్వాపురం మండలం వెంకటాపురం గ్రామపంచాయతీ లో బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సోయం శ్రీను అనారోగ్యంతో మరణించిన విషయాన్ని తెలుసుకొని పినపాక నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు రేగాకాంతారావు శ్రీనివాస్ స్వగృహానికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి,పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించి,ఎల్లవేళలా పార్టీ అండగా ఉంటుందని,ఏ కష్టం ఎదురైనా నేరుగా నన్ను సంప్రదించాలని,పిల్లల చదువుల విషయంలో తాను దోహద పడతానని కుటుంబ సభ్యులకు ఆయన భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి,సీనియర్ నాయకులు సూదిరెడ్డి గోపిరెడ్డి, మండల యువజన అధ్యక్షుడు గద్దల రామకృష్ణ,బొర్రా శ్రీను బాబు,పాటి మన్మధ రెడ్డి, యంగలి భిక్షంరెడ్డి,కళ్లం సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## హరీష్ రావు అరెస్టును తీవ్రంగా ఖండించిన కోడి అమరేందర్ యాదవ్

**అశ్వాపురం,ప్రభాతవార్త, జూలై 02;**



తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు హరీష్ రావు ను పోలీసులు అరెస్ట చేయడాన్ని అశ్వాపురం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ తీవ్రంగా ఖండించారు. మాజీమంత్రి కేటీఆర్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విసిరిన సవాల్ కు బదులుగా రాష్ట్ర మంత్రులు ప్రతి సవాల్ చేశారన్నారు. బహిరంగ చర్చకు సిద్ధమన్న కాంగ్రెస్ నాయకులే బహిరంగ చర్చకు సిద్ధమై వస్తున్న బిఆర్ఎస్ అగ్రనేత హరీష్ రావును అరెస్టు చేయటం ప్రజాస్వామ్యంలో సరికాదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసు వ్యవస్థను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించడం వెంటనే మానుకోవాలని,.ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం నేరం కాదని, ప్రజల డబ్బు ఎలా ఖర్చవుతోంది,ప్రభుత్వ నిర్ణయాలపై వివరణ అడగడం ప్రతిపక్షం బాధ్యతని,ఆ బాధ్యతను నిర్వర్తించడానికి వెళ్లిన హరీష్ రావు ని అరెస్ట్ చేయడం అత్యంత దురదృష్టకరమని,ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే పోలీసులను అడ్డం పెట్టుకోవాల్సిన అవసరం లేదని,చర్చకు వచ్చి ఆధారాలతో సమాధానం చెప్పాలి అని అన్నారు.చేతకాని సవాళ్ళు చేయడం ముఖ్యమంత్రికి కాంగ్రెస్ మంత్రులకి,నాయకులకి చాలా అలవాటు అయినదని, ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి ఇచ్చిన హామీలపై దృష్టి సారించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం కేంద్రం ప్రారంభం

**బచ్చన్నపేట, జూలై 2 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట ప్రభుత్వ సామాజిక ఆరోగ్యకేంద్రం (సీహెచ్‌సీ)లో నూతనంగా ఏర్పాటు చేసిన పోస్టుమార్టం కేంద్రం (శవ పరీక్ష కేంద్రాన్ని) జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఎస్) డాక్టర్ నరేందర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శవపరీక్షల కోసం ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన ఇబ్బందులు ఇకపై తొలగిపోతాయని, స్థానికంగానే మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈకేంద్రం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో వేగవంతంగా శవపరీక్షలు నిర్వహించే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట ఎస్ఐ శ్రీకాంత్, సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ గీతారాణి, పీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ సృజన,



వైద్యులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ అరుణ, డాక్టర్ దీప్తి, డాక్టర్ రాజు, డాక్టర్ రాము, డాక్టర్ సృజన్, డాక్టర్ సౌఖ్య ప్రసన్న, డాక్టర్ ప్రసన్న కృష్ణ, గ్రామసర్పంచ్ అల్వాల నర్సింగరావు, ఉపసర్పంచ్ బైరి రజిత, వార్డు సభ్యులు, శివరాత్రి రాజు, వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మానవత్వానికి మారుపేరు సర్పంచ్ ముండ్రు రామకృష్ణ

**అశ్వాపురం,ప్రభాతవార్త, జూలై 02;**



మానవత్వానికి మారుపేరు ఈ గ్రామ పంచాయతీ సర్పంచ్.ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం,కష్టాల్లో ఉన్న కుటుంబాలకు చేయూతనివ్వడం నెల్లిపాక గ్రామ పంచాయతీ సర్పంచ్ ముండ్రు రామకృష్ణ సేవా దృక్పథానికి నిదర్శనం. ఆపదలో ఉన్నప్పుడు కుటుంబాలను ఆదుకుంటూ గ్రామపంచాయతీ లోని నిరుపేదల కష్టసుఖాల్లో నేనున్నానంటూ వారికి అండగా నిలుస్తూ ముందుకు సాగుతున్న సర్పంచ్ రామకృష్ణ గురువారం టేకులగుట్ట గ్రామానికి చెందిన సుంకరి నాగమల్లు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న వెంటనే, ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి,కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, తన వంతుగా రూ.1,000/ ఆర్థిక సహాయం అందించారు. ఇదే కాకుండా గత ఎనిమిది సంవత్సరాలుగా నెల్లిపాక పంచాయతీ పరిధిలో ఎవరైనా మరణిస్తే,వారి కుటుంబానికి దహన సంస్కారాల కోసం రూ.1,500/ ఆర్థిక సహాయం అందిస్తూ,ట్రాక్టర్ సౌకర్యాన్ని కూడా కల్పిస్తూ మానవత్వాన్ని కార్యరూపంలో చూపిస్తున్నారు.ప్రచారం కోసం కాదు ప్రజల కష్టాల్లో అండగా నిలవాలనే తపనతో చేస్తున్న ఈ సేవలు నిజమైన ప్రజాసేవకు నిదర్శనం. కష్టకాలంలో తోడుగా నిలిచే నాయకులే ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు."సేవ చేయడం ఒక పని కాదు,అది ఒక విలువ. ఆ విలువను జీవితాంతం ఆచరిస్తున్న వ్యక్తి సర్పంచ్ ముండ్రు రామకృష్ణ.వీరి సేవా స్ఫూర్తి మరెందరికో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షి స్తూ గ్రామ ప్రజలు వారికి అభినందనలు తెలుపుతున్నారు.

# పేదల కళ్ళల్లో ఆనందం చూడాలన్నేదే ప్రభుత్వ లక్ష్యం

### -పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తాం

### -ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

**సంగెం, ప్రభాతవార్త :**



పేదల కళ్ళల్లో ఆనందం చూడాలన్నేదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. సంగెం మండల పరిధిలోని తీగరాజుపల్లి గ్రామంలో ఇందిరమ్మలబ్ధిదారులపై కరుణగుత్త విజయ్ దంపతులు నిర్మించిన ఇందిరమ్మ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై నూతన గృహప్రవేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబం తమ సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం కంకణం కట్టుకుందని పరకాల నియోజకవర్గంలో మొదటి ఫేజ్ కింద ఇండ్లు నిర్మించుకుని ప్రారంభించడంతో ఎంతో ఆనందంగా ఉందని, వారి ఆనందానికి అవధం లేకుండా పోయాయని, వారి కళ్ళల్లో ఆనందం చూడడం కోసమే ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని ఆయన అన్నారు. ఎవరు నిరుత్సాహ పడకుండా అర్హులైన అందరికి ఇందిరమ్మ ఇండ్లు ఆయన ఉద్ఘాటించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు ఉండకూడదనే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి నిరు పేద కుటుంబానికి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు కానీ, ఇందిరమ్మ ఇండ్లు కానీ ఎలాంటి నిష్పక్షపాతం లేకుండా అందరికి ఇస్తామని ఆయన తెలిపారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను చేస్తూ ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుటకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. గత కేసిఆర్ కుటుంబ పాలనలో ఏ ఒక్క నిరుపేద కుటుంబం డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కల నెరవేరలేదని నిర్లక్ష్యానికి గురైన వారి సొంతింటి డబుల్‌బెడ్‌రూం కలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు నెరవేరుస్తుందని, వారి కళ్ళల్లో కొండంత ఆనందం చూస్తున్నామని ఆయన అన్నారు. అనంతరం ఇందిరమ్మ లబ్దిదారులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కురుబగుత్త గోపాల్, ఉప సర్పంచ్ సోలగూడి ప్రవీణ్, ఎంపీడీవో రవికుమార్, తహసిల్దార్ రాజ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి గట్టికొప్పుల రాజు, సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇండ్ల రవి, మాజీ అధ్యక్షుడు సొల్లేటి మాధవరెడ్డి, సంగెం మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కందకట్ల నరహరి,పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ అధికార ప్రతినిధి జనగామ రమేష్, స్థానిక గ్రామపార్టీ అధ్యక్షుడు గుండా నాగమురళి (అభిలాష్), వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ అచ్చ నాగరాజు, సోమ్లా తండా గ్రామ సర్పంచ్ బానోత్ మోహన్‌నాయక్, ఏఈవో సరిత,సోమ్లా తండా గ్రామ కార్యదర్శి మమత, నాయకులు రంగరాజుమహేష్‌చంద్ర, ఎం.మోహన్, ఎస్.భాస్కర్, ఇటికాల రాములు, ఇటికాల సుమన్, ఎం.డీ.పాషా, మడత కేశవులు, నల్లతీగల రవి, వార్డుమెంబర్లు రంగరాజు, అరుణ, అశోక్, గుట్టికుమారాస్వామి, కె.రవీందర్, ఈ.సమ్మక్క, ఇజ్జగిరి రాణి, ఎం.రామనీల, ఎం.రామనీలా, ముత్యాల రాణి, ఎం.సతీష్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.